VISALAANDHRA, VIJAYAWADA Phone 6375 ఉదయం ** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 118] విజయవాడ 21—7—1966 గురువారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	సేకరించారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మాలెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామగుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మాచాపురం. కర్నూలు జిల్లా.

ఉత్తరప్రదేశ్‌లో 6 రోజులుగా సాగుతున్న ప్రభుత్వోద్యోగులసమ్మె

సమ్మెదార్లపై లక్నోలో పోలీస్ లాఠీఛార్జి: రాష్ట్రమంతటా బస్‌రవాణా బంద్

పోలీస్ అత్యాచారాలను నిరసించిన 67 గురు శాసనసభ్యులను సభనుంచి గెంటివేత

లక్నో, జూలై 21

ఉత్తర ప్రదేశ్‌లో ఆరు రోజుల క్రితం ప్రారంభమయిన ప్రభుత్వ ఉద్యోగులసమ్మె నేడు కూడా కొనసాగింది. ఉద్యోగుల సంఘం నిరవధికసమ్మె ప్రారంభించి నేటికి మూడురోజు లయ్యింది. అంతకు ముందు మూడు రోజులుగా నిరసనసమ్మె, పని నిరాకరణ సమ్మెలు జరిగాయి. రాష్ట్రంలో బస్ రవాణా పూర్తిగా స్తంభించి పోయింది.

రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం, హైకోర్టు సమ్మెకు కాదు. ఆయన ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కోర్టులలోనూ ప్రభుత్వ కార్యాలయాలు అమలుజరిపే వ్యక్తి మాత్రమే. యీరోజు పని పూర్తిగా మూలపడింది. రవాణాను తమ చేతుల్లోకి తీసుకున్న వారి ముందు ప్రభుత్వం తలవంచటం జరగదు.

హైకోర్టులో పూర్వపు పనిదినం కూడా రావటంలేదు, హైకోర్టు, విద్యాశాఖ, ఆహ్వానం పనులుకూడా, ఇరిగేషన్, హైవేస్ శాఖల కార్యాలయాలు మూతబడ్డాయని అల్లాబాద్ ఉద్యోగుల కార్యావరణ కమిటీ ఛైర్మన్ పత్రికల వారికి చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగులపై పోలీస్ అత్యాచారాలను నిరసిస్తూ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న 67 గురు ప్రతిపక్ష సభ్యుల్ని యు. పి. శాసన సభనుండి బలవంతంగా స్పీకర్ బయటికి గెంటించారు.

ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసంపోయిందనీ, వెంటనే రాజీనామా మంత్రివర్గం రాజీనామా చేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వం గనుక తన ప్రతాప్యతిరేక విధానాన్ని మార్చుకొనకపోతే సభా కార్యక్రమాన్ని కొనసాగనీయబోమని చెప్పారు.

ప్రతిపక్షం ఉన్నా లేకపోయినా సభా కార్యక్రమం సాగుతుందని మంత్రి శ్రీ బనార్సీదాస్ అన్నారు.

దానితో ప్రభుత్వపక్ష సభ్యులకు ప్రతిపక్ష సభ్యులకు మధ్య తీవ్ర వాదోపవాదాలు చెలరేగి ఎవరేమి మాట్లాడుతున్నారో తెలియని స్థితి ఏర్పడింది.

జనసంఘ్ నాయకుడు శ్రీ మాదవ్‌ప్రసాద్ త్రిపాఠీ ఈ దశలో లేచి మంత్రి సవాలును స్వీకరిస్తున్నామని, మా కోర్కెను ఆమో

(మిగతా 6వ పేజీలో)

ఫ్రాన్స్‌చే మరో అణ్వాస్త్ర ప్రయోగం

పారిస్, జూలై 19

ఫ్రాన్స్ మొట్టమొదటి సారిగా నేడు విమానం నుంచి అణ్వాస్త్రాన్ని ప్రయోగించిందని నేడిక్కడ ప్రకటించారు.

జూలై 2 నుంచి జరిగిన అణ్వాస్త్ర పరీక్షలలో యిది రెండవది.

ఫ్రాన్సుకు ఆగ్నేయ దిశగా 800 మైళ్ళ దూరానికి పైగానున్న పసిఫిక్ సముద్రంలోని ముురోవా తీరాల వద్ద తీవ్ర అణ్వాస్త్ర ప్రయోగం జరిపారు.

అధికారులు చెబుతున్న దేమంటే పేర్కొన్న ఒక భద్రత ప్రయోగ కార్యక్రమంలో నేటి అణ్వాస్త్ర ప్రయోగంతో మొదటి దశ ముగిసింది.

చివరి ప్రయోగం సెప్టెంబరు మొదటి భాగంలో జరుగుతుందని ఇక్కడ భావిస్తున్నారు. అధ్యక్షులు డిగాల్ పసిఫిక్ ప్రాంతములో పర్యటనకు వచ్చినపుడు ఆయన సమక్షంలో జరుగుతుంది.

జపాన్ నిరసన

పసిఫిక్ సముద్రంలో ఫ్రాన్సు అణ్వాస్త్ర పరీక్ష జరిపినందుకు జపాన్ నిరసన తెలిపింది. ఫ్రాన్సు విదేశాంగశాఖ నేడొక ప్రకటన చేస్తూ ఫ్రాన్సు నిన్న అణ్వాస్త్ర పరీక్ష జరపడం అత్యంత విచారకరమైన విషయమనీ, ఫ్రాన్సు ఇకమీదట అదనంగా అణ్వాస్త్ర పరీక్షలు జరపబోదని తాము విశ్వసిస్తున్నామనీ పేర్కొన్నది.

ఉత్తరప్రదేశ్ శాసనసభలో ఫొటోలుతీస్తూ పట్టుబడ్డ అమెరికన్ పత్రికా విలేకరి

లక్నో, జూలై 20

యు. పి. శాసనసభ ప్రెస్ గ్యాలరీ నుండి ఫొటోలుతీస్తుండగా అమెరికా పత్రికావిలేకరి మార్విన్ డిమ్ నేడు పట్టుబడ్డాడు.

'టైమ్' 'లైఫ్' మాగజైన్‌లకు మార్విన్ డిమ్ ప్రధాన విలేకరి.

మార్విన్ ఫోటోలు తీస్తుండగా ప్రెస్ గ్యాలరీలోని మిగతా విలేకరులు అభ్యంతరం చెప్పారు. తర్వాత శాసనసభ మార్షల్ మార్విన్‌ను స్పీకర్ గదికి తీసుకుపోయారు.

శాసనసభలో ఫోటోలు తీయటం నిషిద్ధమని, అది సభాహక్కులకు భంగకరమని స్పీకర్ చెప్పారు.

ఇప్పటికి అందిన సి. ఐ. డి. రిపోర్టును బట్టి ప్రెస్ గాలరీవద్ద కావలాడాడు అమెరికా విలేకరివద్ద కెమేరాలు చూడలేదని స్పీకర్ అన్నారు.

మార్విన్‌ను సవరే పరిచారించాలని తర్వాత స్పీకర్‌ను కలుసుకున్న ప్రతిపక్షసభ్యులు కోరారు.

చైనా క్రీడా రంగంలో సైతం జోకోత్సవం

పెకింగ్, జూలై 20

జోకోత్సవంలో భాగంగా చైనా పత్రికలు పెకింగ్ స్పోర్ట్స్ కమిటీ డైరెక్టర్‌పై తీవ్ర విమర్శలు మొదలు పెట్టాయి.

చైనా పత్రికల నిరసనకు గురయిన ప్రముఖ క్రీడా నిపుణుడు చాంగ్-చింగ్-పీ చైనా స్పోర్ట్స్ కమిషన్ ఉపాధ్యక్షులు. చైనా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు.

'చాంగ్ చింగ్-పీ' పార్టీ వ్యతిరేక ముఠా నాయకుడని, మునుపటి పేకింగ్ మున్సిపల్ కమ్యూనిస్టు కమిటీలో రెజిస్ట్రారు ఛోజీలు ప్రచారం చేయటానికి మొండి పట్టుదలతో పనిచేసిన వ్యక్తి అని చైనా స్పోర్ట్స్ పత్రిక వ్రాసింది.

ప్రధాని మాస్కో పర్యటనపై డీన్ రస్క్‌కు నివేదన

వాషింగ్టన్, జూలై 20

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కో పర్యటనపై వాషింగ్టన్‌లో భారత దౌత్య ఉద్యోగి తార్జన ఏ. దేవర్జీ నిన్న అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్‌ను ప్రత్యేకంగా సందర్శించారు.

ఆ సందర్భంలో వియత్నామ్ సమస్య వర్చించు వచ్చినట్టు తెలుస్తున్నది.

వియత్నాంలో భారత రాయబారి శ్రీ పార్థసారథి వియత్నాం ప్రధాన కార్యదర్శి శ్రీ లాండ్‌ను కలుసుకొని, చర్చలు జరిపారు.

"వియత్నాంపై నేను చేసిన ప్రతిపాదనలు పెద్ద ఫలితాన్నిస్తాయని నేనెన్నడూ ఆశించలేదు" ప్రధాని ఇందిరాగాంధి

— టైమ్స్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో.

హైద్రాబాద్‌లో 7 వేల మందితో వియత్నాం సంఘీభావ ప్రదర్శన

వియత్నాంలో అమెరికా కిరాతక కృత్యాలకు నిరసన

హైద్రాబాద్, జూలై 20

వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదుల కిరాతక చర్యలకు నిరసనగా హైద్రాబాద్‌లోని అమెరికా సాంస్కృతిక కార్యాలయం ఎదుట ఏడువేలమంది బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపి, వియత్నాం వీర ప్రజానీకంపట్ల తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

సనత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్ కూడాస్తా, పాత బస్తీలనుంచి మూడు ఊరేగింపులు బయలు దేరి, శాసనసభవద్ద కలిశాయి. అక్కడినుంచి అమెరికా సామ్రాజ్యవాదుల పాశవిక చర్యలను ఖండిస్తూ దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ప్రదర్శకులు అమెరికా సాంస్కృతిక కార్యాలయంవైపు పురోగమించారు.

సాంస్కృతిక కార్యాలయం ఎదుట జరిగిన సభలో ఆంధ్ర భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పద్మం మొహిద్దిన్ ప్రసంగిస్తూ, 1956 జూలై 20వ తేదీన మదిరిన జెనీవా ఒప్పందం ప్రకారం ఏటేటా జోక్యం లేకుండా వియత్నాంలో ఎన్నికలు జరిగి అక్కడ ప్రజాప్రభుత్వం ఏర్పడవలసి వుండగా, అమెరికా సామ్రాజ్యవాదులు ఆ ఒప్పందాన్ని కాలదన్ని తమ సైనికుల్ని వియత్నాం గడ్డపై దింపి, వియత్నాం ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవాలని నీలుకేయకుండా చేశారన్నారు.

దక్షిణ వియత్నాంలో పేరుకొక కీలుబొమ్మ ప్రభుత్వాన్ని పెట్టి, 6 లక్షలు పైగా తమ సైన్యాలను దింపి, వియత్నాం జాతీయ విముక్తి ఉద్యమాన్ని రక్తపు టేరుల్లో ముంచుకున్నారని చెప్పారు.

వివక్షత రహితంగా కనుపించిన వియత్నాం జాతీయుల్ని చిత్ర హింసలనుని పెడుతూ, పంటలు దాడులు, విషవాయు దాడులకు అంతు లేదు తెలియని పనికందుల్ని, పసిపాపల్ని అమెరికా దురాక్రమణదార్లు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదు లెంతగించుచున్నా వియత్నాం జాతీయ ఉద్యమాన్ని అణచటం అసంభవమని, వీర వియత్నాం ప్రజానీకానికి అఖిల ప్రపంచ ప్రగతిశీల శక్తుల అండదండలు, సానుభూతి, సహకారాలు పున్నవని స్పష్టం చేశారు.

మాస్కో, కైరో, బెల్‌గ్రేడ్‌ల పర్యటన అనంతరం వియత్నాం పట్ల ఇందిరా గాంధి ప్రభుత్వం పైకి ఒకలా కొంత మార్పువచ్చినట్లు కన్పిస్తున్నదని, అది మంచి మార్పు అని ఉన్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాలు ఆపితే వియత్నాం శాంతి సాధనయత్నానికి వీలుపడుతుందని చెప్పటమేగాక, అమెరికా దురాక్రమణ చర్యల్ని భారత ప్రభుత్వం స్పష్టంగా ఖండించాలని కోరారు.

ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు, శాంతి సంఘం నాయకులు శ్రీనివాసలాహోటీ, హైద్రాబాద్ సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ అమ్‌లోకాలు, ముస్లిం మైనారిటీలు సభానంతరం అమెరికా సాంస్కృతిక కార్యాలయం ఉద్యోగులకి మెమొరాండం యిచ్చటానికి కార్యాలయం లోకి వెళ్ళారు. ఎవరూ లేనందున కార్యాలయం ఎదుటికి మెమొరాండాన్ని అంటించి వచ్చారు.

ఊరేగింపు అనంతరం ప్రదర్శకులు తమతో తెచ్చిన జాన్సన్, డీన్‌రస్క్‌ల దిష్టిబొమ్మలను అమెరికా సాంస్కృతిక కార్యాలయం ముందు తగులబెట్టారు.

ఎ. ఐ. టి. యు. సి. కమ్యూనిస్టు పార్టీ యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యాన ఈ ప్రదర్శన ఏర్పాటయ్యింది.

తిరువనంతపురంలో

తిరువనంతపురం, జూలై 20

కేరళ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎం. యన్. పూర్ణానందన్ నేడిక్కడ వియత్నాంలో అమెరికా ఘాతుకాల్ని ఖండిస్తూ, ఈ రోజు స్థానిక అమెరికా సాంస్కృతిక కేంద్రం ముందు ప్రదర్శన జరిగింది.

ఎనుకు, నీలిరంగు ఛాయల్లో వున్న నాలుగడుగుల 'అమెరికన్ సామ్రాజ్యవాదులారా వియత్నామ్ నుండి వైదొలగండి!' 'వియత్నాం ప్రజలు మా సోదరులు!' 'భారత ప్రభుత్వం అమెరికా అనుగుడాన్లో నడవడాన్ని ఖండించండి!' 'సామ్రాజ్యవాదులారా దూరంకండి!' అంటూ నినాదాలు చేశారు.

వియత్నాం ప్రజలకు చైనా అండ

చైనా సైనిక పత్రిక సంపాదకీయం

హాంగ్‌కాంగ్, జూలై 20

అమెరికన్ దురాక్రమణదారుల్ని తుదిదాకా సమర్థించుకు చైనీయులు వియత్నాం ప్రజలతో కలిసివుండటం దేశీయంగా చైనా సిద్ధంగానే ఉన్నారు అని చైనా సైనిక అధికార పత్రిక నిన్న ప్రచురించిన ఒక సంపాదకీయంలో తెలియజేసింది.

వియత్నాం ప్రజల గొప్ప పోరాటాన్ని సమర్థించేందుకు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నాం అని తెలియజేసింది.

సైనిక సమీకరణను ఉత్తర్వు చేసిన అధ్యక్షులు హోచిమిన్ చర్యను అభినందిస్తూ, 'అమెరికా ఉత్తర వియత్నాంపై ఆకాశమార్గాన దాడికి దిగినందున, వారిని ఘాతుకమార్గాన ఎదుర్కొనేందుకు యిరువురు పూర్తి స్వేచ్ఛగా వుంది. 10 కోట్ల చైనా ప్రజలు ఉత్తర వియత్నాం ప్రజలకు అండగా వున్నారు. ప్రజా విముక్తి సైన్యం వారికి సహోదరులవంటివారు. ఆ చైనా సిద్ధాగం వారికి విధిగా ఎదురుకుంటుంది. అని సంపాదకీయం తెలియజేసింది.

వాతావరణం

రాత్రి 48 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఒకటి రెండుచోట్ల మాత్రం కొద్ది వర్షాలు తుదుపులలో జల్లులు పడవచ్చు.

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన

అవసరమని రాష్ట్ర కాంగ్రెస్ ఓటర్ల సంస్థ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 20

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని కోరుతూ ఆ రాష్ట్రకాంగ్రెస్ ఓటర్ల సంఘం నేడొక మెమొరాండాన్ని కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులకు అందజేసింది.

మా రాష్ట్ర ప్రజలు యిప్పటి కాంగ్రెస్ వ్యవస్థలోనూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ పూర్తిగా విసిగిపోయారు. ఓటర్లు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా యే ప్రతిపక్షపార్టీనైనా బలపరిచేందుకు సిద్ధపడుతున్నారు అని ఆ మెమొరాండం తెలియజేసింది.

పాక్ విదేశాంగ మంత్రిగా షరీఫుద్దీన్ ఫిర్జాదా నియామకం

రావల్పిండి, జూలై 20

పాక్ విదేశాంగమంత్రి భుట్టోస్థానంలో షరీఫ్ ఉద్దీన్ ఫిర్జాదాను పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ నియమించారు.

43 సంవత్సరాల వయస్సుగల ఫిర్జాదాకు ఎట్టి రాజకీయ జీవితమూ లేకపోవటం చెప్పుకోదగ్గది.

అనారోగ్య కారణంతో ప్రస్తుతం సెలవుపై పారిస్ లో ఉంటున్న భుట్టో తిరిగి తన పాత పదవికి రావలసిందని అయూబ్‌ఖాన్ చెప్పారు.

ఫిర్జాదాను గురించి పాక్ న్యాయవాదులకు తప్పనిసరియైన ప్రపంచానికేమీ తెలియదు. రాణా ఆఫ్ కచ్‌భారత-పాక్ సరిహద్దును నిర్ణయించడానికి నియమింపబడిన ట్రిబ్యునల్‌కు పాక్ న్యాయ సలహాదారుగా ఈయన పని చేశారు.

విదేశాంగ మంత్రిగా ఇతని నియామకం ఇక్కడ అత్యంత ఆశ్చర్యం కలిగించింది.

మాచర్ల సిమెంట్ కార్మిక సమ్మె:

మాచర్ల నిరశనదీక్షా పరుల ప్రమాదస్థితి:

కంపెనీ యజమానుల మొండితనం

మాచర్ల, జూలై 20

మాచర్ల సిమెంటు కార్మికుల కోర్కెల కొరకై ఈనెల రెండవ తేదీనుండి ఆమరణాంతర నిరాహారదీక్ష నారంభించిన ముగ్గురు కార్మిక నాయకుల ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా తయారైంది. అయినప్పటికి మేనేజిమెంటు మొండితనాన్ని వదలకున్నది.

నిరశన దీక్షాపరులలో, శ్రీలింగా వీరయ్యగారు 13 పౌనులు, శ్రీ బి. సుబ్బారావుగారు 10 పౌనులు, శ్రీ నల్లా వెంకట్రామయ్యగారు 10 పౌనులు తూకం తగ్గినారు.

శ్రీ సుబ్బారావుగారికి గుండె నొప్పిగా ఉన్నది. శ్రీలింగా వీరయ్యగారికి వాంతులు అగుచున్నవి. వీరిలో శ్రీ సుబ్బారావుగారి పరిస్థితి బాగా లేనందున అస్పత్రిలో చేర్చాలని డాక్టర్ సలహా ఇచ్చారు. కాని నిరాహార వ్రతులు వ్యతిరేకించారు. తమ పరిస్థితులకు కార్మికులు తీవ్రాందోళనతో ఉన్నారు. కార్మికుల హక్కులు గుర్తించే వరకు ఎట్టి పరిస్థితులలో గూడా సమ్మె విరమించ గూడదనే దృఢవంతో వున్నారు. మేనేజిమెంటు మాత్రం తన మొండివైఖరిని ఇంతవరకు మార్చుకొన్నట్లు లేదు. (వి.వి)

మాచర్ల సమితి అధ్యక్షులు శ్రీ జె. నాగిరెడ్డిగారు స్థానిక కాంగ్రెసువారి శ్రీ బాల వెంకయ్యగారు నిరాహార దీక్షాపరులను జూలై 15న పరామర్శ చేసి, కార్మికుల మొక్క తమ సానుభూతిని తెలిపారు. తాము

(మిగతా 6వ పేజీలో)

చిన్న పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనల రేట్లు పెంచే సూచన

న్యూఢిల్లీ, జూలై 20

వార్తా పత్రికలకు ప్రభుత్వం యిచ్చే అడ్వర్టైజ్‌మెంట్లకు ఇదివరకటికంటే 10 శాతం ఎక్కువ డబ్బు చెల్లించే విషయాన్ని శ్రద్ధతో పరిశీలిస్తున్నామని, కేంద్ర సమాచార శాఖమంత్రి రాజ్‌బహదూర్ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు కారణంగా చిన్న వార్తా పత్రికలు ఎదుర్కొంటున్న చిక్కుల్ని గురించి రాష్ట్ర సమాచారశాఖ మంత్రుల సభలో ప్రస్తావించి, ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంటురేట్లు పెంచటం వల్లకొంత వరకు చిన్న పత్రికలు చూపరి పీల్చుకోగలవని అన్నారు.

రణభేరీలతో వియత్‌కాంగ్ విజృంభణ

అమెరికా సైన్యానికి విపరీత నష్టాలు

సైగాన్, జూలై 20

ఉత్తర వియత్నామ్ సరిహద్దుకు కొన్ని మైళ్ళ దక్షిణాన వియత్‌కాంగ్ సైన్యం రణభేరీలతో విజృంభించి, అమెరికా మెరైన్ దళాలకు విపరీతనష్టం కల్గించాయని నిన్న ఇక్కడ ప్రకటించారు.

వియత్‌కాంగ్ విజృంభణతో ఉక్కిరి బిక్కిరియైన అమెరికన్ పదాతిసైన్యం సహాయబలం సహాయాన్ని అర్థించింది. అమెరికన్ విమానాలు రంగంలో ప్రవేశించి, తమ సైనికులకు యూత్రై అనుకుని దూరంలోనే మందుల డంబులను వర్షించివేశాయి. ఈ మందుల డంబుల వల్ల అమెరికన్ సైనికులకు నష్టమేమైనా జరిగిందో లేదో అమెరికన్ సైనికప్రతినిధులు తెలుపలేదు.

ఈ పోరాటం నాలుగు గంటలపాటు జరిగినదని, ఇందులో రెండు అమెరికన్ మైరైన్ పటాలు సర్వనాశనమై పుంటాయని, యిక్కడ అనుకొంటున్నారు.

ఈ ప్రాంతంలో వియత్‌కాంగ్ సైన్యంపై దుర్బదింపడానికి 10 వేల అమెరికన్ సైన్యాన్ని, దక్షిణ వియత్నామ్ సైన్యాన్ని దింపారని, వియత్‌కాంగ్ సైన్యాన్ని పారిపారద్రోస్తామని గత రెండు మూడు రోజులుగా అమెరికా సైన్యాధికారులు ప్రగల్భాలు పలుకుతున్న సంగతి 'విశాలాంధ్ర' వారకులకు విదితమే.

మణిపూర్ రైఫిల్ దళంపై నాగవిద్రోహుల దండు దాడి

కొండప్రాంతాలైన ఉఖ్రుల్ ముర్రగుమ్ సబ్ డివిజన్లలో విద్రోహచర్యల ఉధృతి

ఇంఫాల్, జూలై 20

నాగావిద్రోహుల దండు ఒకటి ఆటోమేటిక్ ఆయుధాలతో మణిపూర్ రైఫిల్ దళంపై ఇక్కడికి 67 మైళ్ళ దూరంలో దాడి చేసి కాల్పులు జరిపారు.

కొండ ప్రాంతాలైన ఉఖ్రుల్, తెంగ్నౌపాల్ ట్రాక్‌నోన్లాంగ్‌మాసు సబ్‌డివిజన్లలోనూ ఇటీవల నాగావిద్రోహ కార్యకలాపాలు ఉధృతమైనాయి.

మణిపూర్ రాష్ట్రంలోని టామెంగ్లాంగ్ డిస్ట్రిక్ట్‌లో ఇంఫాల్ టామెంగ్లాంగ్ రోడ్డుపై ఇక్కడికి 67 మైళ్ళ దూరంలో నాగావిద్రోహుల ధారీదండు ఆటోమాటిక్ ఆయుధాలతో మణిపూర్ రైఫిల్ దళంపై దాడిచేసి నిన్న కాల్పులు సాగించిందని నేడిక్కడికి అధికారయుతంగా వర్తమానం అందింది

మణిపూర్ రైఫిల్ పటాలు టామెంగ్లాంగ్

(మిగతా 6వ పేజీలో)

"ఏమిటండీ! మా బెలూన్ లాంచింగ్ సైట్ ప్రక్కనే పంచెలాంటిది కట్టివున్నారు ఏమిటా హూపుడు? ప్రక్కనే లడ్డీకిట్రా ఎందుకు?"

"అదేనండి. మీరెలాగూ కృత్రిమ వర్షం కురిపించే పోటీలన్నాయిగదా మరి దానికి ప్రారంభోత్సవం ఎవరో ఒకరు తెయ్యాలికదా. అదేదో మీరే పత్రికారి చేతి మీదుగా జరిగితే బాగుంటుందనీ, అ సందర్భంగా మీ విన్న పార్టీ, పిలిచారు మరా....."

విశాలాంధ్ర

దారుణమైన నిర్లక్ష్య ధోరణి

ధరల పెరుగుదలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నదని ఒక విలేకరి ప్రశ్నించగా, ప్రధాని ఇందిరాగాంధికి ఆగ్రహం వచ్చింది. "నిర్లక్ష్య ధోరణి లేనేలేదు, చాలా ఆందోళన పడుతున్నాను" అని ఆమె సమాధానం ఇచ్చింది.

ఆ వెన్వెంటనే ఇందిరాగాంధి చెప్పినమాటలలోనే ఆమె నిర్లక్ష్య ధోరణి వ్యక్తమౌతోంది.

"దేశం ముందుకు సాగుతున్నప్పుడు కొన్ని చిక్కులు తప్పవు. ఒక వ్యక్తి ముందుకుసాగేటప్పుడు కొందరికి కదలిక తప్పదు."

ఈ మాటలు ప్రధాని ఈనాడే కాదు చాలాకాలంగా చెబుతున్నది. ఇందిరాగాంధి మాత్రమే కాదు, మాజీప్రధానులైన శాస్త్రి, నెహ్రూలు సైతం ఇదేమాట పదేపదే చెబుతుండేవారు. ఇదే ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి తార్కాణం.

ముందుకు సాగుతున్న దెవరు? కార్మికులా, రైతులా, మధ్యతరగతి ప్రజలా, సామాన్యప్రజలా? వీరెవరూకాదు. వీరి జీవనస్థాయి రోజు రోజుకు పడిపోతున్నదిగాని పెరగటం లేదు.

గుత్తవర్గాల లాభాలు మాత్రం పెరుగుతున్నాయి. పెట్టుబడిదారులలో సైతం చిన్న తరహా వారు పరిశ్రమలను నిర్వహించలేక సంక్షోభంలో పడుతున్నారు.

ముందుకు సాగుతున్నవి గుత్తవర్గాలు ఆ వర్గాల పదఘట్టనలో నలిగి పోతున్నది సామాన్య ప్రజానీకం.

... ఈ పరిణామం అనివార్యమని ప్రధాని భావమా?

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా ఏదో పెద్దలాభం చేకూరుతుందని ప్రభుత్వవర్గాలు అదే పనిగాచేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులలోనే పెక్కుమంది విశ్వసించటంలేదు. మాజీమంత్రులు కృష్ణమేనన్, కృష్ణమాచారి తదితరులందరూ రూపాయివిలువ తగ్గింపు నిర్ణయాన్ని అనాలోచితమని, పొరపాటని విమర్శిస్తున్నారు.

ఐనా ప్రధాని ఇందిరాగాంధి తన పొరపాటును గుర్తించటం లేదు.

ఎవరి మెప్పుకొరకు ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందో వారే నేడు సరికొత్త షరతులు విధిస్తున్నారు. ఆహారధాన్యాల దిగుమతి ఖరీదును ఇరవముంచు డాలర్లలోనే చెల్లించవలసి ఉంటుందన్న తాజా షరతుల వల్ల ప్రభుత్వ అంచనాలన్నీ తల్లక్రిందు లౌతున్నాయి.

"నిజమే ఈ నిర్ణయం మనకు సంబంధించినంతవరకు చాలా పెద్ద విషయమే"నని ఇందిరాగాంధియే అంగీకరించింది.

తమ అంచనాలు అడుగడుగునా ఎందుకు విఫలమౌతున్నాయో వెనుదిరిగి ఆలోచించుకునే స్థితి కేంద్ర ప్రభుత్వానికి లేకుండాపోయింది. చేసిన పనిని ఎలాసమర్థించు కోటమాఅనే అల్పత్వం మినహా, దేశ ప్రయోజనాలను గురించి ఆలోచించే హృదయ వైశాల్యం ప్రభుత్వ వర్గాలకు లేదు.

నిర్లక్ష్యధోరణి అంటే ఇదే.

ఈ నిర్లక్ష్య ధోరణి కేవలం వ్యక్తిగతమైనది కాదు. వర్గగతమైనది. దేశీయ, విదేశీయ గుత్త వర్గాలకు లాభం కలిగించుటమే పరమావధిగా పెట్టుకుని ప్రభుత్వం సాగిస్తున్న పథకపు తార్కాణం.

ఆర్థికపోటీ అనివార్యమనిఅందులో చిన్న చేపను చిన్నచేప మింగి పెద్దదిగా మారుతుందని పెట్టుబడిదారీ సిద్ధాంతం. ఆదే మాటను ఇందిరాగాంధీ [illegible]

అంతర్జాతీయ మారకంలో రూపాయి విలువను తగ్గించాలని భారతప్రభుత్వం 1966 జూన్ 6 న ప్రకటించింది. అమెరికాడాలరు, బ్రిటిష్ పౌండు, జర్మనీమార్కు రూపాయి పాత విలువపై 57.5 శాతం పెరిగింది.

ఈ వార్త అందరినీ దిగ్భ్రాంతపరచింది. చాలా తప్పు జరిగిపోయిందని యావజ్జాతి అభిప్రాయ పడింది. దేశ గౌరవానికీ, ఆత్మాభిమానానికి అపచారం జరిగింది. తన స్వాతంత్ర్య పరిరక్షణ, నయాపైసవాదులను ప్రతిఘటించడం, ఆలీన విధానం, స్వతంత్ర ఆర్థికాభివృద్ధి తన సరళ సర్వజాతీయమని దాపిష్టా వచ్చిన ఒక మహోదేశం పరాభవం పొంది వెనక్కు తగ్గింది. ఇదీ యావజ్జాతికి కలిగిన ఘాతం

భారతదేశంలోని తమ మిత్రుల సహాయంతో అమెరికా సామ్రాజ్యవాద శక్తులు మనదేశంపై సాగిస్తున్న ఆర్థిక - రాజకీయ దాడిలో పెద్దవిజయంసాధించాయి. ప్రభుత్వం కూలుతున్నప్పటికీ, అమెరికా బెదరింపులు ఒత్తిళ్ళు ఏనిచేశాయని ప్రతి ఒకరికీ అర్థమయింది.

ఈ మార్పు బహుదగోప్యంగా, పద్ధతుల పద్ధతిలో అమలు జరిగిపోయింది. ఇది అమెరికా సలహాదారులు పన్నిన పథకం. మంత్రివర్గంలోని ఒక చిన్న అంగీకారంలో జరిగిన పథకం. ఈ చిన్నదాన్ను, అజ్ఞానమూ, అహంకారమూ. దుష్కోటిసమా మూర్తీభవించిన ప్రధాని అంతమంది లున్నారు. టాస్కఫోర్స్ దగాకోరులా (అమెరికాలోని న్యూయార్క్ రాజకీయాలలోని దుష్టశక్తుల కూటమికి చూపనీ అని పేరు అను) దేశ ఆత్మగౌరవాన్ని అమ్మివేసిన మంత్రులూ చేసే దుష్టుతికి ప్రధాని ఉద్బోధించారు. పార్లమెంటులు, ప్రజాస్వామ్యంపట్ల తన బాధ్యతను, కడకు తన పార్టీని, తనను ప్రధాన మంత్రి పదవిలో ప్రతిష్ఠించిన తన పార్టీ అధ్యక్షుణ్ణి సైతం పరదాచేయాలని ప్రధాని ఉద్బోధించారు.

ప్రభుత్వానికి రూపాయి విలువను తగ్గించాలని ఉన్నదా అని పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు మంత్రులు "అలాంటిదేమీలేదని కొద్దిరోజుల క్రితమే గట్టిగాజవాబిచ్చారు.

కాని పార్లమెంటు భవనానికి తాళాలు వేసి వేయకముందే, రూపాయి విలువను తగ్గించి, జాతీయ ఆర్థిక వ్యవస్థ నంతటినీ తల్లక్రిందులు చేసివేశారు.

ఇదీ బూర్జువావర్గం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ. దేశంలోని యాభై కోట్ల ప్రజల రాజకీయ, ఆర్థిక జీవితానికి సంబంధించిన సమస్యపై తాము తీసుకోదలచిన చర్యను గురించి ప్రజలు ఎన్నుకొన్న పార్లమెంటునుగానీ పార్లమెంటులో మెజారిటీగల పార్టీనిగాని సంప్రదించడం జరుగలేదు.

బూర్జువా నియంతృత్వం

కాని ఇదే పెద్ద మనుషులు కమ్యూనిస్టు యిన మారు నియంతృత్వంలో నమ్మకం పుట్టుటా తమకుమాత్రం ప్రజాస్వామ్యంపై ప్రగాఢ విశ్వాస మున్నట్లూ నిరంతరం చెప్పుచుంటూ వుంటారు.

పెట్టుబడిదారీ దేశంలో పార్లమెంటరీప్రజాస్వామ్యం మనుగడలో బూర్జువా నియంతృత్వం ఎలా అమలు జరుగుతున్నది, రూపాయి విలువ తగ్గింపు అమలు జరిగిన తీరు వ్యక్తం చేస్తున్నది. పెట్టుబడిదారీ దేశాలలో ప్రజలకు ఓట్లు వుంటాయి. కాని, నిజమైనఅధికారం బూర్జువావర్గానిదేనని ఇది రుజువు చేస్తున్నది.

ప్రజలే సర్వం సహాధికారులనీ, పార్లమెంటూ, ప్రభుత్వము ప్రజల అభీష్టాన్ని నెరవేర్చే సాధనాలు మాత్రమేనని పాలకవర్గాలుచేసే ప్రచారం పట్టిబూడుకపని ప్రజల ప్రజాస్వామిక హక్కులను హరించివేసిన ఆర్థికనిపుణులు, ఉత్పన్నులూ ఇదివరకే రుజువుచేశాయి. కానిరూపాయి విలువతగ్గింపు నిర్ణయం ఈ విషయాన్ని చక్కని తృటిలో మరోసారి స్పష్టంచేసింది.

కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంపై జాతీయ బూర్జువావర్గానికి ప్రతినిధి. జాతీయ బూర్జువా వర్గం తన వర్గ ప్రయోజనాలకోసం భారతదేశంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయాలని చూస్తూంది.

కాని బూర్జువా పరిశ్రమలను, ఆర్థిక వ్యవహారాలను సంబంధించిన చారిత్రకమైన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించేబూర్జువా వర్గ ప్రతినిధుల అభిప్రాయాలను, తుదకు బడా బూర్జువా వర్గాలకు చెందిన ఆర్థిక సంస్థ పత్రికా గోష్ఠిలోని వివరాలను సైతం పదివేలే. ప్రభుత్వ దర్యాప్తు సంస్థేనిచ్చిన వారిలో అనేకులు ఏదో శిక్షణను చెప్పుకొంటున్నట్లు చూస్తారాయి. కొందరు అసంతృప్తి ప్రకటించారు. కొందరు బాధ కనపరచారు.

విదేశ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులతో ముఖ్యంగా డాలర్ మార్కెట్‌తో తమకు గల సంబంధాలవల్ల లాభపడే కొద్దిమంది కడకు గట్టిన గుత్త పెట్టుబడిదారులు మాత్రం ప్రభుత్వ దర్యాప్తు హర్షించారు.

ఇది ప్రారంభం మాత్రమే

అయినప్పటికీ దీని హర్షించింది కేవలం రూపాయి విలువ తగ్గింపును కాదు. అదిలేనంతా జరిగిపోయి వుంటే వారికి కూడ బాగుండేది. ఈ దర్యాప్తు వారి వ్యక్తిలో ఒక వాస్తవాన్ని, ఒక అనివార్య గుర్తింపును. ఆర్థికవ్యవస్థను జడివరకే "నాశనం చేసిన" "గతవిధానాలన్నీ" పూర్తిగా మారుతాయని వాగ్దానం చేయడం అందువల్ల ఇది వారికి హర్షదాయకమయింది.

రూపాయి అంతర్జాతీయ మార్కెట్టులో గౌరవింపబడుతూవున్నదనీ, అది బలమైన సుస్థిరమయిన నాణెమనీ కొన్నాళ్ళ క్రితమే తాము గొప్పలు చెప్పుకొని వుండగా, హఠాత్తుగ దాని తలనరకడం వారికి కొంత విచారమే కలిగిం-.

అయితే కనీసం ఇప్పటికైన పరింత విదేశీ స్టెర్లింగు పెట్టుబడితనుకు సహాయంగా చేశారో ప్రవేశించడానికి ఆసక్తిగలిగేటు ఉంటనీ, ప్రభుత్వ రంగం క్రమంగా స్థిరీయించేటు రంగానికి దక్కుల పడుతుందనీ ధరీ పరిశ్రమల ప్రాధాన్యాన్ని తగ్గిస్తారనీ, కంట్రోళ్ళు రద్దుపరుతాయనీ, వేతనాలపై కోత విధిస్తారనీ, లాభాలు పెరగనుతాయనీ వారు సంతోషపడుతున్నారు. క్లుప్తంగా చెప్పాలంటే రూపాయి విలువ తగ్గింపువల్ల పెట్టుబడిదారీ విధానం ప్రత్యేకంగా గుత్తపెట్టుబడిదారీ వ్యవస్థ స్వేచ్ఛగా వృద్ధి పొందగల

రూపాయి విలువ తగ్గింపు

భారత ఆర్థిక వ్యవస్థపై జాతీయ విద్రోహాల కుట్ర

దని వారి ఆశయం.

సోషలిస్టు దేశాల ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా సోవియట్ యూనియన్ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమూ, భారీ పరిశ్రమలు మూడు, రక్షణ పరికరాలు, సాంకేతిక విద్య లాంటి రంగాలలో నంబంధాలు తెంచుకోవడం తప్ప దీనికి వేరే అర్థంలేదు. "మిశ్రమ" ఆర్థిక వ్యవస్థ సంగతే ఇకవద్దు. దీనిస్థానే ఇకపూర్తిగా పాశ్చాత్య దేశాలపైనుండి పంపిణీ చాలు - ఇదీ దారిదాపరి.

రూపాయి విలువ తగ్గింపు అంటే ఇనుపంటి మాట్లు పడ్డ దని వాగ్దానం చేయడమే కాబట్టి కొద్దిమంది గుత్త పెట్టుబడిదారులు దీనికి హర్షామోదాలు ప్రకటించారు. లేనంటే యిది వీరికిహర్షదాయకంగా వుంటేపోదు. ఎందుకంటే ఇది తమ ప్రతిష్ఠను, అమెరికా దాగస్వాములతో బేరమాడగల శక్తిని దెబ్బతీసింది.

జాతీయ బూర్జువా వర్గం మొత్తంగా ఈ చర్యకు అంగీకరించదు కాబట్టే, ప్రభుత్వంలోని అమెరికా అనుకూల ముఠా. అమెరికా బెదరింపులకు గజగజ వణికే యితరుల అజ్ఞానమూ అవకాశవాదమూ, దౌర్బల్యమూ

శ్రీ

యస్. ఏ. డాంగే

తమకు తోడుకాగా, జూన్ 6వ తేదీ అర్ధరాత్రి వేళలో మన ఆర్థిక వ్యవస్థపై ఈ కుట్ర జరిపారు.

బ్రిటిషువారుకూడా రూపాయి విలువతగ్గింపు చర్యను అమోదించలేదంటే, ఈ జాతీయ వ్యతిరేక కుట్రదారుల పునాది ఎంతచిన్నదో ఎంతో సంకుచితమయినదో అర్థమవుతుంది. ప్రపంచ పెట్టుబడిదారులు కూడా ఈ చర్యను ఆమోదించలేదు.

అమెరికా వారు కొన్నాళ్ళుగా బ్రిటిష్ పౌండుపై దాడిచేస్తూనే వున్నారు. కాని బ్రిటన్ సోవియట్ యూనియన్ నుండి బంగారం కొనడంద్వారా పౌండును సంక్షోభం నుండి రక్షించింది.

ఉమ్మడి మార్కెట్ మిగుల మార్కెట్ కాబట్టి ఫ్రాన్స్, అమెరికా తన డాలర్ విలువను తగ్గించకోవాలని కోరుతూ వుంది.

డాలర్ చాలా బలమైన నాణెమని అనుకోవడం పట్టి భ్రమ. డాలర్‌కు అంతగా అమెరికాకు అపారమైన బంగారునిధి లున్నాయని అనుకోవడం కూడ భ్రమ.

బడ్జెటాలలో తమ సైనిక స్థావరాలకై, ముఖ్యంగా వియత్నాంలో తాము సాగిస్తున్న యుద్ధానికై అమెరికా చేస్తున్న బడ్జెటాలతో అమెరికా బంగారు నిధులు దాగా తగ్గిపోయాయి; పైగా ఈ నిధిలో చాలా భాగం అమెరికాకు లేదు. స్వల్ప కాలిక విదేశీ డిపాజిట్లు ఈ రూపంలో వున్నాయి.

కాబట్టి తాము ఆర్జించిన డాలర్ నిధులను బంగారు రూపంలో చెల్లించవలసిందిగా ఫ్రాన్స్ కోరగా అమెరికాకు కంపరం పుట్టింది. అగ్నేయాసియా హూటమిని ఫ్రాన్స్ ఖండించి వెళ్ళిపోవలసిందిగా ఫ్రాన్స్ కోరటమే గాక, దాని ఖర్చులను తాను చెల్లించడానికి నిరాకరించడంతో పరిస్థితి మరింత విషమించింది.

వాస్తవంలో అంతర్జాతీయ మార్కెట్ విలువ తగ్గింది డాలర్ కేనని, అమెరికా సైనిక బలంతోను, బెదరింపులతోను దాని విలువ నిల్పివున్నదనీ ప్రతి ఒకరికీ తెలుసు.

కాబట్టి ఏదేశీ సామ్రాజ్యవాదులందరూ రూపాయి విలువతగ్గింపును కోరలేదు. వారూ ఈతగ్గింపువల్ల లాభపడ్డారు. అయితే అమెరికా గుత్త పెట్టుబడి దాపులంత కాదు.

పిరికిపందల కుట్ర

అమెరికా సామ్రాజ్య వాదులు తమ భవిష్యత్తును గూర్చి అందోళన పడుతున్న పరిస్థితిలో. కాంగ్రెస్ పార్టీలోని ప్రభుత్వంలోని అమెరికా పెట్టుబడిదార్ల మిత్రులు రూపాయి అమెరికా గుత్త పెట్టుబడిదారుల నయా దాడిక్రిందకు వచ్చి, మన దేశ ఆర్థిక వ్యవస్థలో చాలా భాగాన్ని వారికి అమ్మివేశారు.

పిరికితనం, కుట్ర, జాతీయ వ్యతిరేకత, అమెరికా అనుకూలత ఇవన్నీ మూర్తీభవించిన ఈ చర్య కొద్దిమంది గల ఒక ముఠా ఆధీశంపై జరిగింది.

సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలనుండి ముఖ్యమైన కీలకమైన సహాయం పొందుతున్న ప్రభుత్వం సోవియట్ నాయకత్వాన్ని ఈసమస్యపై సంప్రతించనే లేదంటే, అదేసమయంలో ఆర్థిక సహాయానికై ప్రపంచబ్యాంకు, అమెరికా అధిపతుల కాళ్ళావేళ్ళా పడుతూ వచ్చించంటే ఈ చర్య స్వభావం స్పష్టమవుతూ వుంది.

ఈ విధంగా తమ జాతీయ ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పుంచిన నోషలిస్టు దేశాలు ప్రోహంచేసిన తరువాత నోషలిస్టు దేశాలుకాదార్యం చూపాలని తమ నాయకులు రూపాయి విలువను తగ్గించడానికి అంగీకారానికి ఈ ప్రజుద్దుల్లో వ్రత ఒకరూ చూస్తూండు పడుగెత్తుతున్నారు.

తమ సమస్యకు సోషలిస్టు మార్కెట్ నిర్దిష్టమైన మార్కెట్ అనీ, పాశ్చాత్య పెట్టుబడి మార్కెట్ అటువంటిది కాదనీ భారత బూర్జువా వర్గానికి తెలుసు. పెట్టుబడిదారీ సంక్షోభంలో చిక్కుకొన్న పాశ్చాత్యదేశాలు మన ఎగుమతులను తగ్గించు కొన్నప్పుడు సంక్షోభాన్ని తప్పించటానికి ఇంచు మించు మన దేశానికి గుత్తాధిపత్యం వున్న జనుపనార, తేయాకు మొదలగు సరుకుల విషయంలోనూ సహాయపడిం సోవియట్ కొనుగోళ్ళేనని, మనకు తెలుసు.

కీలకమైన రక్షణ పరికరాలు దారీ పరిశ్రమలకు అవసరమైన యంత్రాలు భారత దేశానికి అమ్మడానికి పాశ్చాత్య సామ్రాజ్యవాదులు నిరాకరించినప్పుడు మనకు సహాయపడింది సోషలిస్టు దేశాలేనని కూడ బూర్జువా వర్గానికి తెలుసు.

సోషలిస్టు శిబిరం వైఖరి

కాబట్టి, రూపాయి విలువ తగ్గింపువల్ల, రూపాయల్లో మనదేశపరుపుల ధరలు పెరగడం మూలనసోషలిస్టుదేశాలు(అని భారతదేశంతో చేసుకొన్నఒప్పందం ప్రకారం ఈసరుకులను రూపాయలలోనే కొనవలసి వున్నది) భారతదేశం మార్కెట్‌లో ప్రవేశించ నిరాకరించింది.

భారతదేశం అమెరికా సామ్రాజ్యవాదుల చేతుల్లో పూర్తి అభివృద్ధి నిరోధకమైన సాధనంగా మారిపోయి గతంలో సోషలిస్టు దేశాలు ఇచ్చిన అప్పులు తిరిగి చెల్లించ దానికి నిరాకరించే ప్రమాదం ఒకటి వుండినా సోషలిస్టు దేశాలు ఈ సైరని అవలంబించాయి.

సోవియట్ సహాయం ఆగిపోతే తమన్ని అమెరికా సామ్రాజ్యవాదులు పూర్తిగా మింగివేస్తారని భారత ప్రభుత్వానికి తెలుసు.

కాబట్టి జాతీయస్వాతంత్ర్యాన్ని, దేశరక్షణ శక్తిని నిలబెట్టుకొనేందుకు ప్రజలఆగ్రహానికి గురైనప్పటికీ, ఈ చర్యను సమర్థించి, దాని పరిణామాలను ఎదుర్కొనడానికి సిద్ధపడ్డారు.

అయితే, బలమైన సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ మనకు అమ్మే సరుకులకు ప్రతిగా రూపాయలలో మన సరుకులు కొంటున్నది. సామ్రాజ్యవాదుల లాగా

బంగారులోగాని, డాలర్లలోగాని చెల్లించాలని కోరడంలేదు. దాసోహమ్యనాలని అనడంలేదు కఠిన పరతులు విధించడం లేదు. దెబ్బతీయడం లేదు.

కాని పిరికిపందలైనతమాయల్ అంతగానిలిచినప్పటికీ ప్రజలుతమ ప్రభుత్వాన్నిబలోపేతంచేసి రూపాయి విలువ తగ్గింపులో గర్భితమైన అభివృద్ధి నిరోధక మార్గం నుండి మనఆర్థిక వ్యవస్థను తప్పించితే తప్ప మన పరిస్థితి దారుణమవుతుంది.

ఈ మార్గాన్ని మార్చడానికి వీలులేదనీ, ఇక మనం చేయగల్గిందేమీ లేదనీ, మిత్రవారు అభివృద్ధి నిరోధకులు, నయాపైసవాదులు సంపూర్తిగా విజయం పొందారని దీని అర్థం కాదు.

ప్రజల రోషం, అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీ నాయకత్వంలో వచ్చిన విభేదాలు, కీచులాటలు, మేధావి వర్గానికి జాతీయ బూర్జువా వర్గానికి చెందిన అసీక్షుల్లో వచ్చిన అసంతృప్తి, జాతీయ విద్రోహులలో అంతోనవా తమ భవిష్యత్తుపట్ల అనుమానాలు రేకెత్తించాయి.

రూపాయి విలువ తగ్గించడంపే భారత దేశానికి హేచ్చు సహాయం అందజేస్తామనీ వర్తకాన్ని పెంపొందిస్తామనీ, తాడుచేసిన వాగ్దానాలు బుట్టదాన్ని తిరస్కరిస్తున్నారు. మన పాలకులు ముందు ఎన్నో ఆశలు చూపిన వారి నిస్సాంతవేత్తలూ. మన పాలకుల ఆశలనుమన్నుచుట్టనారంభించారు.

పోస్టు పాండేషన్ "కిరాయి మనుషులు" సైతం యీ రూక విలువ తగ్గింపును అమలు జరిగిన వీరపుంగవుల్ని విమర్శిస్తున్నారు పరిస్థితి యిప్పటికీ మెరుగవకపోతే రూక విలువ మరింత తగ్గిందవలసి రావచ్చని కొందరూ, దేశ ఆర్థిక వ్యవస్థను పుష్టి చేకూర్చేటందుకు గట్టి చర్యలు తీసుకోవాలని మరికొందరూ సలహాలు చెబుతున్నారు.

దేశ ప్రయోజనానికి యీ తీరని ద్రోహం చేసినవాళ్ళూ, వాళ్ళ తొత్తులూ, విమర్శకులూ, మొదలికి కోరిన సలహాలు, వాళ్ల చెబుతున్నారు. రకరకాల పరిష్కార మార్గాలు చూపుతున్నారు.

బూర్జువావర్గ శిబిరంలో వివిధ తరగతులవారు, కాంగ్రెస్‌లో కాన్వినిష్టమపార్టీ నాయకుల కోపాన్ని గమనించి రూపాయి విలువ తగ్గింపు వెనుకగల కుట్ర దారులే జాతీయ ఆర్థిక వ్యవస్థ "స్వతంత్ర" అభివృద్ధిలో పోయింది పోగా మిగిలిన దానినయినా రక్షించుకొనడానికి మా స్కోపు పరుగెత్తారు.

అయితే, బలమైన సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ మనకు అమ్మే సరుకులకు ప్రతిగా రూపాయలలో మన సరుకులు కొంటున్నది. సామ్రాజ్యవాదుల లాగా

బంగారులోగాని, డాలర్లలోగాని చెల్లించాలని కోరడంలేదు. దాసోహమ్యనాలని అనడంలేదు కఠిన పరతులు విధించడం లేదు. దెబ్బతీయడం లేదు.

కాని పిరికిపందలైనతమాయల్ అంతగానిలిచినప్పటికీ ప్రజలుతమ ప్రభుత్వాన్నిబలోపేతంచేసి తమ ద్రోహానికి ఎంతో కిందబడుతున్నారు. సామ్రాజ్యవాదుల అజ్ఞల మేరకే తమ దేశానికి తమ అవమానం జరిగిందని వారు భావిస్తున్నారు. మనఆర్థికఅభివృద్ధిస్వతంత్రంగా, ప్రజలను ప్రయోజనకరంగా జరగాలని వారు కాంక్షిస్తున్నారు.

జాతీయ పరిష్కారం

వారు యింకను సూచించే పరిష్కారం జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా వుంది. శ్రామిక ప్రజలకు అందువల్ల ఎలాంటి నష్టమూ వుండదు, దేశ అభివృద్ధి విధానంలో మంచి అంశాలను కొనసాగించాలనీ, నష్టదాయకమైన వాటిని పరిహరించాలనీవారు సూచిస్తున్నారు. ఈ పరిష్కారం గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక పంథాలో. ప్రజాతంత్ర, సోషలిస్టు పద్ధతుల్లో వుండాలని వారు చెబుతున్నారు.

ప్రజాతంత్ర శక్తులకు చెందిన మనం ఈనాడు సంధి దశలో వున్నాం. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న బూర్జువా వర్గ అధిపతులు ప్రజలను ఎదుర్కొంటున్నారు. అతివాద ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకమై ఎదుర్కొంటే, యీ విద్రోహాన్ని త్రిప్పి కొట్టవచ్చు. అనివార్యమని వారు చెబుతున్న పరిణామాల్ని నివారించవచ్చు.

కాగా యీ రెండు పక్షాలు జేటి పరిస్థితికి చూపుతున్న పరిష్కార మార్గాల్ని విచేచన చేద్దాం.

(సశేషం - న్యూఏజ్)

మిత్ర దేశాలుగా భారత - పాకిస్తాన్ ల సహజీవనం

ప్రధాని ఇందిరాగాంధి ఆశాభావంతో అధ్యక్షులు అయూబ్ ఖాన్ ఏకీభావం

రావల్పిండి, జూలై 19

'మన ఉభయ దేశాలమధ్య సంఘర్షణకు మూలంగా వున్న అంశాన్ని పరిష్కరించే దిశగా జరిగే కృషికి పాకిస్తాన్ సహకరిస్తుంది" అని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ గతశనివారంనాడు భారతప్రధానిమాస్కో నుండి తిరిగి వస్తూ, తనను ఉద్దేశించి పంపిన రేడియో సందేశానికి సమాధానం యిచ్చారు.

"రెండు దేశాలవారమూ, యిరుగు పొరుగు మిత్రులుగా జీవించి తీరాలనేది నిశ్చయంతో నేను యేకీభవిస్తున్నాను."

"నిజాయితీతో, సద్భావంతో కృషిచేస్తే మన రెండు దేశాలమధ్య సంఘర్షణకు మూలమైన సమస్యకు తప్పక పరిష్కారం లభించగలదని మా నమ్మకం, ఇందుకు మా ప్రయత్నలోపం వుండబోదు." అని అయన తెలియజేశారు.

అధికారుల స్థాయి సంప్రతింపులు

భారత పాక్ మంత్రుల స్థాయి సమావేశం కోసం సన్నాహం చేసేటందుకు అధికారుల స్థాయి సంభాషణలు అవసరం అంటూ భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదన గురించి తమ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అని గతవారం పాక్ అధికార వర్గాలవారు యిక్కడ చెప్పారు.

అయితే కాశ్మీర్‌సమస్య విషయంలో వారి పట్టుదల యథాతథంగానే వున్నట్లుస్థోతక పడుతున్నది.

ఇది యిలా వుండగా తూర్పుపాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకుల గురించి భారత ప్రభుత్వం ఇటీవల నివేదిక ప్రచురించినందుకు పాక్ విదేశాంగశాఖ భారత ప్రభుత్వానికి అసమ్మతి తెలిపింది. ఈ చర్య పరస్పర వ్యతిరేక ప్రచారం మానాలనే తాష్కెంట్ ఒప్పందంలోని సూత్రానికి విరుద్ధమని చెప్పింది.

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ స్థితి

[ఐ. పి. ఎ విలేకరి]

రావల్పిండి, జూలై 20

ఆత్మవంచన ధోరణులను, పరిధానాల పరాధీనతవల్ల పాకిస్తాన్‌లో ఆర్థికవ్యవస్థ అనేక సమస్యలు లోనవుతున్నవి. పట్టిన దేశాలనుండి ప్రాథమికేతర ఆర్థిక సహాయం పెద్ద ఎత్తున అందికేకన్న, పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నమౌతుంది.

పట్టిన రాజ్యాలనుండి పాకిస్తాన్‌కు 1960 - 67 లో కనీసం 5కి కోట్ల డాలర్ల సహాయం అవసర మవుతుందని అంచనా వేస్తున్నారు.

వచ్చే సంవత్సరం పాకిస్తాన్‌లోనిపబ్లిక్ రంగం ప్రాజెక్టులకు రు 25, కోట్ల విదేశీ కొటా యం రు 2366 కోట్ల దేశీయ వనరులు అవసర మవుతాయని బడ్జెట్ అంచనాలను బట్టి తెలుస్తున్నది.

పబ్లిక్ రంగం అభివృద్ధిని ఈ విధంగా నిదేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేటట్టు చేస్తున్న అయూబ్ ప్రభుత్వాన్ని పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ఇటీవల ప్రతిపక్ష సభ్యులు శ్రీ మహ్మద్ అలీ తీవ్రంగా విమర్శించారు.

పాకిస్తాన్‌కు ఈ సంవత్సరం వచ్చిన సాయాలు ఈ క్రిందివిధంగా ఆర్థికసహాయం అందజేయవచ్చునని అయూబ్ ప్రభుత్వం అనుకున్నది.

బెల్జియం కోటి డాలర్లు, కెనడా 2 కోట్ల 54 లక్షల డాలర్లు, ఫ్రాన్స్ కోటిడాలర్లు, పశ్చిమ జర్మనీ 3 కోట్ల 81 లక్షల డాలర్లు, ఇటలీ 2 కోట్ల డాలర్లు, జపాన 3కోట్ల డాలర్లు, నెదర్లాండ్స్ 52 లక్షల డాలర్లు, బ్రిటన్ 2కోట్ల 24 లక్షల డాలర్లు, అమెరికా 5 కోట్ల డాలర్లు ఇతర ఆర్థిక సహాయసంస్థలు 3 కోట్ల 60 లక్షల డాలర్లు సహాయం చేస్తాయని అనుకొంటున్నారు.

ఈ విదేశ సహాయంవల్ల పాకిస్తాన్ జాతీయ ఉత్పత్తిలో 1947-50లో 0.2 శాతం ఉత్పత్తి జరగగా, 1964-65 లో అది 6.5 శాతానికి పెరిగింది. దీనినిబట్టి, పాక్ ఆర్థిక వ్యవస్థలో విదేశీ సహాయం ప్రాధాన్యం ఎలా పెరుగుతున్నదో స్పష్టమవుతుంది.

ఉత్తర ప్రదేశ్ శాసన మండలి నుండి వాకౌట్

లక్నో, జూలై 20

ఒక రిపబ్లిక్ సభ్యుణ్ణి సభనుండి బలవంతంగా గెంటివేసినందుకు నిరసనగా, నిన్న ఉత్తర ప్రదేశ్ శాసన మండలి సమావేశం నుండి యస్. యస్. పి. రిపబ్లికన్ పార్టీలకు చెందిన సభ్యులు వాకౌట్ చేశారు.

జూలై 18వ తేదీన ప్రశ్నోత్తరాల తర్వాత ఉద్యోగులపై జరిగిన దాడులపై లఖీంపూర్ నుండి రిపబ్లిక్‌పార్టీకి చెందిన శ్రీ చేదాలాల్ ఒక తీర్మానం తెచ్చారు. ఈ సందర్భంలో అయన తనరోషాన్ని వ్యక్తపరచి పిచ్చిపనులకు అర్థంలేదు అతణ్ణి మార్షల్ లాయంతో సభనుండి గెంటించి వేశారు.

కమ్యూనిస్టుపార్టీ నుండి వల్లభరావు ఏడాది సస్పెన్షన్

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, జూలై 19

విశాఖపట్నంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ జె. వి. కె. వల్లభరావును ఒక సంవత్సరంపాటు పార్టీ నుండి సస్పెండు చేయడం జరిగింది.

దీనికి కారణాలను వివరిస్తూ విశాఖజిల్లా సమితి కార్యదర్శి శ్రీ వై. విజయకుమార్ ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"విశాఖజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ జె. వి. కె. వల్లభరావు చిట్టివలస లేబర్ యూనియన్ కార్యదర్శి హోదాలో ఆ యూనియన్ కార్యవర్గానికిగాని, లేదా కమ్యూనిస్టుపార్టీకిగాని తెలియకుండానే చిట్టివలస జూట్ మిల్లు యజమానులతో కలసి ఒక ఒప్పందంపై సంతకం చేశారు. దీనివల్ల తీవ్ర విష పరిణామాలకు జిల్లా సమితి జిల్లాంగా పరిశీలించి, ఆయనను పార్టీనుండి ఒక ఏడాదిపాటు సస్పెండుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది."

యజమానుల ప్రావిడెంటుఫండు బకాయిలు పెరుగుదల

న్యూఢిల్లీ జూలై 19

1966 జనవరి అంతానికి యజమానులు చెల్లించ వలసిన ప్రావిడెంటుఫండు బకాయిల మొత్తం రు.4,96,59000 లక్షలనిజూలై 28న జరుగనున్న కార్మికమంత్రుల సభకు కార్మిక మంత్రిత్వశాఖ తయారుచేసిన నివేదికలో పేర్కొన్నది.

ప్రావిడెంటు ఫండు బకాయిలను యజమానుల నుండి వసూలు చేయడం ప్రభుత్వానికి తీవ్ర సమస్యగా తయారయింది. ఈ బకాయిలు నిత్యం పెరుగుతూనే ఉన్నాయి. 1965 సవం

చిరకాలంగా సాగుచేస్తున్న భూములనుండి ఏజెన్సీ రైతుల్ని వెళ్ళగొట్టించేందుకు ప్రయత్నాలు

అధికారులను కట్టుకొని ఇతర ప్రాంతాలవారు చేస్తున్న యత్నంపై ఏజెన్సీ రైతుల తీవ్రాందోళన

రాజమండ్రి, జూలై 17

తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం తాలూకా మారేడుమిల్లి సమితికిచెందిన కచ్చులూరు, మంటూరు, మడిపల్లి, వెంకులపాడు వగైరా ఎస్టేటు గ్రామాలలో చిరకాలంగా సాగుచేసుకుంటున్న ఏజన్సీ రైతులను వారి వారి భూములనుండి వెళ్ళగొట్టించి, వాటిని తామాక్రమించుటకు అధికారుల వత్తాసుతో ఇతర ప్రాంతాలవారు కొందరు చేస్తున్న యత్నంపట్ల ఆ ప్రాంతంలో తీవ్రాందోళన బయలుదేరింది.

ఈ సందర్భంగా పెనుమాటుల, గంగవరం, చొప్పకొండ వగైరా 10 గ్రామాల ఏజన్సీ రైతాంగం జూలై 18వ తేదీన కచ్చులూరు గ్రామంలో రాజమండ్రి సబ్ కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌కు ఒక మెమొరాండం సమర్పించడానికి ఏర్పాటు చేసుకొన్నారు.

ఆ సందర్భంగా స్థానిక పరిస్థితులను స్వయంగా ఏజెంటువదానికి కచ్చులూరు రావలసిందిగా రాజమండ్రి విశాలాంధ్ర విలేకరిని ఆహ్వానించారు.

ఈ సందర్భంలో 18 వ తేదీన సబ్ కలెక్టర్ అక్కడకు రాలేకపోయారు. కాని 18 గ్రామాలనుండి సుమారు 800 మంది ఏజెన్సీ రైతులు వచ్చారు.

కచ్చులూరు గ్రామంలో సుంకలపల్లి సోదరులు తనుకులంగా ఆ గ్రామస్తులు పూర్వంనుండి వ్యవసాయం చేసుకుంటున్న భూములనుండి బలవంతంగా తొలగించడానికి అధికారులు 144 సెక్షన్ విధించడం వగైరా వివరాలపై ముఖ్యంగా విశాలాంధ్ర విలేకరికి ఆ గ్రామ మునసబ్ క్రింది లేఖను యిచ్చారు.

లేఖలో క్రింది వివరాలున్నాయి:

"కచ్చులూరు గ్రామంలో నేను 22 సంవత్సరాలుగా గ్రామ మునసబుగా పని చేయుచున్నాను. నేను మునసబుగా వచ్చేసరికే ఈ ఊరిలో శ్రీ దేవా నరసింహులు అనే వారు సుమారు 15 యకరాలు పట్టా పొంది వ్యవసాయం చేస్తూ వుండేవారు. మిగతా భూములన్నీ కచ్చులూరు గ్రామస్తులే వ్యవసాయం చేస్తూ వుండేవారు. వారందరూ ఏజన్సీ ప్రజలే. 8 సంవత్సరాల క్రితం మాదేపల్లి ఏడుకొండలు, కామిశెట్టి వుండబ్బాయి, మాదేపల్లి సత్యం, సుంకపల్లి చంద్రం వగైరాలు ఇక్కడ ఆక్రమపద్ధతులు తొలుకోడానికి వచ్చారు. ఆ తరువాత మొందిరావి వెంకట కచ్చులూరు గ్రామానికి 8 పర్లాంగుల దూరంలో వున్న దానికి వ్యవసాయం చేశారు. ఆ భూమికి వారికేర ఎలాంటి పట్టా లేదు. ఒక సంవత్సరం మత్యలో శ్రీ పుళ్ళ భూషణం వ్యవసాయం చేశారు.

శ్రీ సుంకపల్లి చంద్రం. వారి పోయిలు ఈ గ్రామానికి చెందిన భూములు కాయు కొన్నామని చెప్పి, నియమ వ్యవసాయం ప్రారంభించారు. వారి పేర పట్టాలు వున్నట్టు ఈరోజువరకూ నమోదు కాలేదు. వారికేర ఎలాంటి పట్టాలూ లేవు.

ఈ ఊరికి ఒక ఫర్లాంగు దూరంలోవున్న బొలుక్కొయ్య వలక, గంగాసమ్మ చెలకల్లో దేవా సూర్యారావు రెండు సంవత్సరాలు బ్యారన్ పుగాకు చేసి తరువాత మానివేశారు. ఈ రోజు వరకు దేవా సూర్యారావుగారి పేర కూడా ఎలాంటి పట్టాలూ లేవు.

ఈ విషయాలు మీ నర్తకులు ప్రకటించవచ్చును.

(సం) మాదేపల్లి రామకృష్ణారావు వ్రాలు
ట్రయినాఫీసర్ 16-7-88

ఈ లేఖను బట్టి సుంకపల్లి సోదరులు ఎంత అక్రమంగా కచ్చులూరు గ్రామానికి చెందిన భూములను దురాక్రమణ చేశారో అర్థమౌతుంది

కచ్చులూరులో 70 సంవత్సరాలు గల శ్రీమతి పేలం చెల్లమ్మ విశాలాంధ్రవిలేఖరితో ఇలా చెప్పారు:

"మా భూములని మాతో చెప్పి అమ్మినారా? పూర్వం నుండీ చేసే భూములను వదిలితే మేము ఎలా బ్రతుకేసేది. నిక్కడు సుంకపల్లివాడు దున్నినాడు. వీటి దారి తప్పితే ఈ గ్రామంలో మాకు భూమి లేదు. బస్తీలో కూలికి పోయి, బ్రతుకుపని. ఇక్కడికి వచ్చి చనిపోయిన నా 20 సం॥ అబ్బాయి శ్మశానంలో కప్పిపెడితే. ఆ కప్పి పెట్టిన మూడు రోజులకు ఆ శ్మశానాన్ని కూడా దున్నివేశాడు కడం బట్టలు బయటికి వస్తే "ఇదేమి అన్యాయం అని అడిగితే" "మేము భూములను కొన్నాం, శమాల్ని మీ యింట్లో కప్పెట్టుకోండి. గట్టిగా మాట్లాడితే మీ ఇష్టం కూడా దున్నుతాం" అని బెదిరించారు. మమ్మల్ని ఈ భూమిలో కప్పెట్టినా భూములను మాత్రం వదలం."

ఆ గ్రామ సర్పంచ్‌ని గురించి ఆమె ఇలా చెప్పారు:

"మంచివాడు అప్పులాలు రాస్తాడు అని లేదనుని తోసివేసి దేవా సూర్యారావుగారిని పైనిదెంటుగా ఎన్నుకున్నాం. కాని కమ్మవారికి కలిసి పోలీసులను తెచ్చారు. వగలు రాక, పోలీసులను రాత్రి తీసుకు వచ్చారు ఈ భూమిదగ్గర ఎందుకు వచ్చారు మీకు గ్రామ కంటం కూడా లేదు. అంటున్నారు. వరలకి ప్రక్కనే కట్టుకున్న సుద్దబొక్కు గ్రామాన్ని సుంకపల్లి వారు దున్నినే స్తామంటున్నారు."

పోలీసుజులం

80 సంవత్సరాల వయస్సుగల శ్రీనిరంపాలు అనే ఆదివాసి అన్నారు:

1968 ఫిబ్రవరి నెలలో మా భూములలోని మాణిక్యం అనే పోలీసు "త్వరలోనే కచ్చులూరు ప్రాంతానికి సుంకపల్లివాండం రిజర్వు పోలీసులను తీసుకువచ్చి భూములను దున్నుతారని, ఎవరు అడ్డువచ్చినా అవలేరని అన్నాడట.

పోతే కచ్చులూరు గ్రామానికి సుమారు 5 మైళ్ళ దూరంలోవున్న కొండమొదలు గ్రామ సర్పంచ్ నడిపూడి దేవిరెడ్డి, సమితి కోఆప్టు సభ్యుడు శ్రీ యర్రా శ్రీరాములుగారలు తీ క్రింది వివరాలను తెలియచేశారు.

బ్లాక్ మార్కెటు

"కొండమొదలుగ్రామం. దాని 14 కిలోమీ గ్రామాలలోకి వారానికి కనీసం 100 బస్తాలు బియ్యం కావాలి. కాని ఏజన్సీ కాన్సెషన్ వారు గ్రామకరణంద్వారా దేవీపట్నం డిపో నుండి 5 బస్తాలు పంపుతున్నారు ఈ బియ్యంలో కొంతభాగం కంట్రోలుదారులు మిగతా వాటిని బి. టి. బియ్యం 4 కే జి. రు. 4.50 కి బోధనలనుంగి 4 కె. జి. లు రు. 3-75 కి మాదా అమ్ముతున్నారు. స్థానికంగా ఏజన్సీ భూముల నాక్రమించి అక్కడ పండించిన పంటనే అదే విధంగా అమ్ముతున్నారు. విశాఖపట్నం ప్రాంతాలనుండి వచ్చిన పాత్రులనేవారు తక్కువ జీతాలకు పాలేర్లను పెట్టుకుని, వారికి హెచ్చు వడ్డీలకు అప్పులిచ్చి, వందలాది రూపాయలు బాకీలు పెంచి బానిసలు చేస్తున్నారు. ఏజన్సీ ప్రజలకు కొద్ది డబ్బు యిచ్చి, వారి భూములు నాక్రమించి, ఏజన్సీ రైతులపేర ఎన్నులు లిస్తూ, ఏజన్సీవారి కింక భూములపై హక్కులు లేవని, పోలీసులను తీసుకొచ్చి బెదిరిస్తున్నారు. కుంటుంబాలు, ఆవరాలు, ధాన్యం ఏవైనా కుంటానికి కుంటం నాడు వడ్డీలిచ్చి, అయినవారేళ్ళ క్రితం నాటి వాటికి ఈనాటి ధరల పొన్నున అయినారు బస్తాలు లెక్కచూపు. ఏజన్సీ రైతుల విద్లను కట్టివేసి అపహరించిన కేసులు చాలా వున్నాయి.

మండిపోతున్న ధరలు

ఇక సామాన్యంగా నిత్యజీవితావసర వస్తువుల ధరలు ఈ క్రింది విధంగా వున్నాయి. బెల్లం కె. జి. రూ 1.50, కిరసనాయిలు లీటరు రూ. 0.75. సన్‌లైటు సబ్బు రు. 0.75, కొబ్బరినూనె పీపా రు. 12.00, పేటు శనగలూనె పీపా రు. 9.00, కొబ్బరికాయ రు 0.02, చింతపండు కె. జి. రు 1.50 (ఇవే పాతంలో కాన్సెషనువారు ఏజన్సీవారిండి చింతపండు కె. జి. 0.50, 0.70 పైసలకు కొంటారు). 40 నెం. చీర రు. 10/- 12/- అగ్గిపెట్టె 10 పైసలు. ఇవి ఏవో విధంగా రక్తంపీల్చేశారు గలిగినవారికే తంటెట్లు ఏజన్సీ ప్రజలలో 90 % పరి అన్నం తినడంలేదంటే అతిశయోక్తి కాదు.

ప్రమాదకరమైనను, కనీసం ఏమాత్రపు ఎట్టానికి చెందిన ఒక పెద్దమనిషి దగ్గర దేవీఎట్టం పోలీసు స్టేషనుకి చెందిన ఉకకబెట్టి తినవలసిన దామగింతలు, బాధ ప్రభుత్వాధికారులు చూస్తూ అరికట్టక పోవడమే కాకుండా, ప్రజా నాయకులు పట్టుకుంటే, వాళ్ళపైనే పోలీసువారు వ్యాపారులు మిళితమై కేసులు బనాయించి కోర్టుల కెక్కిస్తారు.

కావున ప్రభుత్వాధికారులు కాగజ్‌నగర్ ప్రజలకు జరుగుతున్న ఈ అన్యాయాలను గమనించి ప్రజల కనీస కోర్కెలైన ఈ క్రింది సూచనలను అమలుపరచాలి:

1. రేషన్ కార్డులు లేని కుటుంబాల పట్టీలను తయారుచేసి పట్వారీ గిర్దావరద్వారా కార్డులు కాగజ్‌నగర్‌లోనే పంపాలి.
2. వారం వారం తప్పకుండా రేషన్ ఇవ్వాలి.
3. ముందుగా కోటాబియ్యం మొదలే దర నిర్ణయించుకోవాలి.
4. వారం వారమూ నెలంతా సరిపడే బియ్యం ఒకేసారి సరఫరా చేయాలి.
5. రేషన్‌షాపులపైనే ఎన్నికేసులు మూసి వేస్తాయి చేయాలి.
6. ప్రస్తుతం పెద్దలకు 2 కిలోలబియ్యం, చిన్నవారికి 1½ కిలోలు బియ్యం యిస్తున్నారు. ఇకనుండి కనుక పెద్దలకు 3 కిలోలు, చిన్నవారికి 2 కిలోలు చొప్పున ఇవ్వాలి.

బియ్యమున్నా పంపకం లోపాలచే కాగజ్ నగర్ పజల అవస్థలు

కాగజ్‌నగర్, జూలై 17

ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో బియ్యం ఉండికూడా, ధర నిర్ణయం కాలేదన్న సాకుతో గత మాసం నుండి సరిగా బియ్యం ఇవ్వడంలేదు. మధ్య మధ్య రెండు రోజులు ఉత్తర్వు ఇవ్వడం తర్వాత నిలిపివేయడం మూలకంగా, వ్యాపారస్తులకు బ్లాకుమార్కెటు చేసుకునే అవకాశాలు విరివిగా కల్పించినట్లు అవుతున్నది.

రేషన్ కార్డులు లేనిదే బియ్యం ఇవ్వమన్న వ్యాపారులపట్టుదల మూలంగా కార్డులు లేనివారలు ఆచే వ్యాపారులవద్ద కిలో బియ్యం రూ. 1.25కు కొనవలసి వస్తున్నది.

రేషన్ కార్డులులేని వారలకు జరిగే ఈ అన్యాయాలను సిర్పూర్ తహశీల్‌దార్ దృష్టికి కాగజ్‌నగర్ పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఎన్నోమారులు తీసుకువచ్చింది.

కార్డులు లేనివారు పట్వారీ గిర్దావర్ సంతకాలు తీసుకొని సిర్పూర్ తహసీల్‌దార్ కార్డులు ఇస్తామని తహసీల్‌దార్ చెప్పుతారు. దాని తీరా ఒకరోజు పనిపాటలుమాని వెళ్ళితే, ఒక్క రోజుకు 6, 7 రూపాయల వరకు ఖర్చు చేసినమీద తహసీలువాళ్ళు లేవు. మాపూరా అని తిప్పి పంపిస్తున్నారు.

ఇకపోతే కార్డులున్నవారి గతి: ప్రతినెలా కాగజ్‌నగర్ పట్టణప్రజలకున్న కోటా 1000 క్వింటాల్స్ బియ్యం. కంటోటా 3,600 కార్డులు గల పెటుబుప్రజలకు కావాలి. కార్డులవారికి సరిగా రేషన్ పంచిన నెలఒక్కటీలేదు. నెలలో రెండు తప్పితే మూడు వారాలు ఇవ్వడం. బియ్యం అయిపోయినవెనో, ధర నిర్ణయం కాలేదనో తనవద్ద బియ్యం లేక, తన పంటు కోటాను తీసుకోలేదనో ప్రజలను వ్యాపారులు సాగుపు చెప్పి పంపిస్తారు. మిగతా బియ్యం బ్లాకుమార్కెట్టులో కిలో రు 1.25 పైసలకు అమ్ముతుంటారు. ఇంత పెద్ద అన్యాయాన్ని ప్రభుత్వాధికారులు చూస్తూ అరికట్టక పోవడమే కాకుండా, ప్రజా నాయకులు పట్టుకుంటే, వాళ్ళపైనే పోలీసువారలు వ్యాపారులు మిళితమై కేసులు బనాయించి కోర్టుల కెక్కిస్తారు.

కావున ప్రభుత్వాధికారులు కాగజ్‌నగర్ ప్రజలకు జరుగుతున్న ఈ అన్యాయాలను గమనించి ప్రజల కనీస కోర్కెలైన ఈ క్రింది సూచనలను అమలుపరచాలి:

1. రేషన్ కార్డులు లేని కుటుంబాల పట్టీలను తయారుచేసి పట్వారీ గిర్దావరద్వారా కార్డులు కాగజ్‌నగర్‌లోనే పంపాలి.
2. వారం వారం తప్పకుండా రేషన్ ఇవ్వాలి.
3. ముందుగా కోటాబియ్యం మొదలే దర నిర్ణయించుకోవాలి.
4. వారం వారమూ నెలంతా సరిపడే బియ్యం ఒకేసారి సరఫరా చేయాలి.
5. రేషన్‌షాపులపైనే ఎన్నికేసులు మూసి వేస్తాయి చేయాలి.
6. ప్రస్తుతం పెద్దలకు 2 కిలోలబియ్యం, చిన్నవారికి 1½ కిలోలు బియ్యం యిస్తున్నారు. ఇకనుండి కనుక పెద్దలకు 3 కిలోలు, చిన్నవారికి 2 కిలోలు చొప్పున ఇవ్వాలి.

నాట్లు తరుణంలో రు. 2½ కనీసకూలి

అంబాజీపేట, జూలై 18

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేటతాలూకా నరేంద్రపురం ప్రాంత వ్యవసాయ కార్మికుల సమావేశం ఇటీవల నరేంద్రపురంలో శ్రీ పుచ్చూరి లక్ష్మీపతిరాజు అధ్యక్షతన జరిగింది. సుమారు 80మంది వ్యవసాయకారిక ముఖ్యులు హాజరయ్యారు. సమావేశంలో తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ కుసుమ చిన వీరాస్వామి, శ్రీయుతులు యాకూబ్, యోహాను (సంఘాంతి ఉపసర్పంచ్) గార్లు వ్యవసాయ కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. జిల్లా ఎయితులు శ్రీయుతులు ఇ. దేవదానం, దేవ మునలయ గార్లు తమ సందేశాన్నిచ్చారు. అనంతరం ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

పరిస్థితులమధ్యలో పురుషులకి రు 2.50 లు. స్త్రీలకు రు. 2 లు కనీసకూలి వుండాలి. నరేంద్రపురం గ్రామంలోని గవర్నమెంటు పుంతలను వ్యవసాయ కార్మికులు సుమారు 20 యేళ్ళుగా సాగు జేసుకొంటున్నా ఇప్పటికీ వారికి పట్టాలివ్వలేదు. ప్రభుత్వం వెంటనే వారికి పట్టాలివ్వాలి. పుంతల్లో కాపురముంటున్న వ్యవసాయ కార్మికులకు ఇళ్ళస్థలాలకు వెంటనే పట్టాలివ్వాలి. రోజురోజుకు విపరీతంగా పెరిగిపోయే జీవితవ్యయ వస్తువుల ధరలను ప్రభుత్వం అరికట్టాలి. (వి. వి.)

దుంపకూడు. (వీటిని సరిగా వుడకబెట్టి తినకపోతే ప్రాణం తీయవచ్చు) మామిడిజీడిగింజ. చింత ఆంబలి. జీడిగింజక్కు పిండితినాలా ఇతర దుంపలు, ఐలు, నెల్లి, వంగలి, చెమదుబోలు (ఐమదుకొమ్మ - లేత చెమదు పీలకని వనసపొట్టులాతరగి. ఉప్పూపిసి ఉడకబెట్టి తింటారు) వగైరాలతో కడుపు నింపుకుంటున్నారు. విశాలాంధ్ర విలేకరి కొద్దిగా చింతఆంబలి (తాగగా)బిడిపోవారి నాటితెలలో తాగిన దేవతాపులును నయమనిపించింది ఆతనికి.

ఈ గ్రామాలన్నిటికి వైద్య సౌకర్యం పూజ్యం. యెర్రుపాలెం మలేరియాసూరు వచ్చి ఇచ్చే క్వినైనుకు బిళ్ళలు మినహా మరే సౌకర్యమూ లేదు. 50 మైళ్ళ దూరంలో వున్న రాజమండ్రిగాని, 20 మైళ్ళలో వున్న పోలవరంగాని వైద్యానికి పోవాలి. లేకపోతే ప్రయాణం.

హెల్తు సెంటరు అవశ్యకత

మారేడుమిల్లిలో ప్రభుత్వ, శిశు సంరక్షణ సెంటరు ఒకటివుంది. దానిని తీసివేసి కచ్చులూరు మంటూర్ని మారేడుమిల్లిలో హెల్తు సెంటరు ఒకటి పెట్టాలని వుంది. కొండమొదలులో 50 పడకలుండే హాస్పిటల్ ఎక్స్‌రే వగైరా ఆధునిక పరికరాలతో నిర్మాణం జరగాలి. కొండమొదలులో ఒక మిడిల్‌స్కూలు నిర్మాణం జరగాలి.

ఈ ప్రాంతపు వ్యవసాయాధివృద్ధికి కొండమొదలుకు, రెంటు మూడు మైళ్ళ దూరంలోవున్న అడవి. పెద్ద కాల్వలు ఇనుపరిగేషన్ ప్రాజెక్టుకడితేగాని మొదలు. దాని కింద గ్రామాలకు చెందిన సుమారు 1500 యకరాలు సాగుబడిలోకి వస్తాయని. రెండవ పంటకు కనీసం అయిదు వందల యకరాలకు నీటివస్తుంది జరుగుతుందని ఆ ప్రాంతం ప్రజలు చెప్పారు. అలాగే కొండమొదలు, దాని కింద గ్రామాలలో ఎస్టేటు రక్షణచేయుటకు 400 పట్టాలు ఇవ్వగా ప్రస్తుతం 1000 యకరాలలో వెలసి ప్రాంతంవారు వ్యవసాయం చేస్తున్నారు.

ఇటీవల రాజమండ్రి స్పెషల్ ఆస్టిస్టెంటు ఏజంట్ ఆ ప్రాంతాలలోని వెలసి ప్రాంతాల రైతులు తొలగిపోమ్మని ఉత్తరువు లిచ్చినవారు తొలగిపోలేని తెలిసింది అలాటి పుత్తడుపుకున్నవారిని వెంటనే భూములనుండి తొలగించాలి అంతేకాక అయా ప్రాంతాలలో వెలసి ప్రాంతాలవారిని తొలగించి వెంటనే ఏజన్సీవారికి పట్టాలివ్వాలి. అలాగే కచ్చులూరు కొల్వకుమారా చిన్నకట్టవేస్తే 200 ఎకరాలకు నీటి సప్లయి జరుగుతుందనిచెప్పారు.

800సిమెంటుబస్తాలు హాయం

ఇక మారేడుమిల్లి జరుగుతున్న పరిపాలనను గురించి అనేక ఆవరణలు వినబడుతున్నాయి. ఏజన్సీ అభివృద్ధి నిధులు యిచ్చిన మొత్తాలలో చాలాభాగం కంట్రాక్టర్ల అధికారుల హస్తగత అవుతున్నాయని తెలుస్తోంది. మారేడుమిల్లి సమితికి ఒక సంవత్సరానికి వచ్చిన సుమారు 800 సిమెంటు బస్తాలు అతీగతీ లేకుండాపోయాయని, ఈ విషయాన్ని మారేడుమిల్లి పంచాయతీసమితి అధ్యక్షులు సమితి బి. డి. ఓ. కు రిపోర్టు చేసినా అతీగతీలేదనీ, వీటికి స్టాక్ బుక్కూడా లేదనీ తెలిసింది.

ఇదే సమితిలో 2 సంవత్సరాల క్రితం 18 గ్రామాలకు చెందిన సూతుల తవ్వకానికి మంజూరైన డబ్బు మురిగిపోతుందని పాల కొల్లులోని ఒక సిమెంటు కంపెనీ నుండి 4 అరుగుల వరకు తెప్పించి 16 గ్రామాలకు వరలను చేసివేశారు. రెండుబోట్లు సూతుల తవ్వకం సాగించి వీరు వడక తక్కిన సూతుల త్రవ్వకం మానివేశారు. ఆ వరలుఅయాగ్రామాలలోఅలానేపడివున్నాయి. ఈ ప్రాంతాలకి ఈ వరల సూతులు పనికి రావని రాతి సూతుల నిర్మాణం జరగాలని చెప్పారు. పైవరల విషయంలో వేలాది రూపాయలు లేనుండిపోగా సమితి ఉన్న కాస్తకాస్తా చేతులు దాగా తడిగాయనీ, ఇలానే అనేక విషయాలలో కంట్రాక్టర్లు అధికారులు బాగుపడి ఏజన్సీ ప్రజలు నోట్లో కరక్కాయ పగుకోవనీ చెప్పారు.

పై గ్రామాల ప్రజల అభివృద్ధికి క్రీయలు అవ్వాయిరెడ్డి, అయ్యర దేశాయి తదితర సర్పంచులు తీవ్రకృషి చేస్తున్నారు.

ప్రభుత్వం కేటాయించిన కోట్లాది రూపాయలు సద్వినియోగం కావాలంటే చిత్తశుద్ధితో ఏజన్సీ ప్రజల బాగోగులు పైవారు కాకుండా ఏజన్సీ ప్రజలే చూచుకొనే స్థితికి తేవాలి వీరి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. వెల్లడి ప్రాంతాలలోని ప్రజల నగటు ఆదాయం ఏజన్సీ ప్రజల ప్రతిఒక్కరికీ కలిగేలా కృషి జరపాలి.

చేనేత సొసైటీలకు ప్రభుత్వమివ్వదేలిన రు. 51 లక్షల రిబేటు

తక్షణం చెల్లించివేయాలని ముమ్మిడివరం సొసైటీ మహాసభతీర్మానం

ముమ్మిడివరం, జూలై 18

రాష్ట్ర, ప్రాథమిక చేనేత సొసైటీలకు ప్రభుత్వం నుండి రావలసిన రిబేటు బకాయి రు. 51 లక్షలను తక్షణం చెల్లించి, పెట్టుబడిచాలక కట కట పడుతున్న ఆ సొసైటీలను ఆదుకోవాలని విజ్ఞప్తిచేస్తూ తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం చేనేత సొసైటీ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

ఈసమావేశం జూలై 15 వ తేదీన అధ్యక్షులు శ్రీ దొడ్డిపట్ల భద్రయ్యగారి అధ్యక్షతన జరిగింది ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

"రాష్ట్ర ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం ఇవ్వవలసియున్న రూ 51 లక్షల రిబేటును, మొత్తమును వెంటనే ఇప్పించుటకు ఏర్పాటు చేయవలసిన నవిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములను అడ్డుస్తున్నాము. గత 15 మాసములుగా రాష్ట్ర ప్రాథమిక సంఘాలకు ఇవ్వవలసి యున్న రిబేటును ఇప్పించనందున సంఘాలలో పెట్టుబడిహరించి పోయింది అందుకు తోడుగా చేనేత వస్త్రవ్యాపారములో మాంద్యం ఏర్పడినందున బట్టల అమ్మకం మందగించింది. కక్షులకు పని చూపకపోవలని స్థితిలో సంఘాలు ఎడిపోవడంతో లక్షలాది చేనేత కుటుంబాలు పని లేక పస్తులుండవలసిన దాపురించి పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఈ దుర్భర పరిస్థితులను తొలగించుటకు గ్రామీణత్వం వెంటనే పూచుకోనియోగం చిక్కు సమస్య ఉత్పన్నం కాగలదు. ఇందుకు తోడుగా ఆదూ ఆపూ లేకుండా ఎవరికుగా లను నెరవేర్చుటకు ప్రభుత్వం పూనుకొని యెడల చేనేత పరిశ్రమ చిక్కిపోయి లక్షలాది కుటుంబాలు నిర్నామము కాగలవని కావున ప్రభుత్వం అట్టి విధానాన్ని విరమించుకోవలసి వున్నది. (వి. వి.)

'చేనేత పనివారు క్రమేణా ఇతరవృత్తుల నాశ్రయించాలి'

సిద్ధిపేట సభలో శ్రీ కొండాలక్ష్మణ్ సూచన

సిద్ధిపేట, జూలై 11

చేనేతవారు తమ వృత్తిలో యీరోజు తమ కుటుంబానికి సరిపోవునంత జీతాన్ని సంపాదించుకోలేకుండా పోతున్నారు. వీరికి విద్యాసౌకర్యతలు అంతగా లేనందుకు ఆయుర్వేదంలో పేరొందిన పిట్టలున్నారు. వీరు తమ పిల్లలకు ఉన్నతవిద్యను చదివించే ఆర్థిక స్థోమత కలిగి యుండడం లేదు. వారిని చిన్న చిన్న పరిశ్రమలలోగాని, వ్యాపారంలోగాని కొనుంచాలి" అని చేనేత కాంగ్రెస్ నాయకులు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఇటీవల మెదక్‌జిల్లా చేనేత పారిశ్రామికుల సమ్మేళనాన్ని సిద్దిపేట గీతా భవనంలో ప్రారంభిస్తూ సూచించారు.

ఈ సమ్మేళనము హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘాధ్యక్షులు శ్రీ వంతం పాపయ్యగారు అధ్యక్షత వహించారు. ఈ సమ్మేళనంలో 50మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

హైదరాబాదులో చేనేత ట్రస్టు ద్వారా చేనేత విద్యార్థుల వసతి గృహము ఏర్పరుచుటకు ఎలాంటి ప్రాథమిక దర్యలు గైకొనవలసి వచ్చినవో వివరిస్తూ, సిద్దిపేటలో కూడా జిల్లాస్థాయిలో చేనేత విద్యార్థి గృహం నెలకొల్పాలని శ్రీ లక్ష్మణ్ సూచించారు. కొన్ని సంఘాలలో శిక్షణపద్ధతి ఏర్పరచినవని వాటిని పునరుద్ధరించి, నాణ్యమైన గుడ్డను తయారుచేసి ప్రజలకభిరుచికి అనుగుణ్యంగా అందచేయాలని సభికులకు విజ్ఞప్తి చేశారు. మూడవ సంవత్సర ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 5 కోట్లు 40 లక్షలలో 3 కోట్లు మాత్రం ఖర్చు చేయుటం జరిగినదనీ, వచ్చే సంవత్సర ప్రణాళికలో 13 కోట్లు కేటాయించబడినదనీ, 10 కోట్లు అయినా ప్రభుత్వం సక్రమంగా ఖర్చుపెడితే చాలునని అన్నారు.

సహకార సూలుమిల్లులు లాభకరం కాదు

నేత సహకార సూలు మిల్లు ఆర్థికంగా దెబ్బతిని నష్టపడుతుంటగా కరీంనగర్, నెల్లూరు మొదలగు ప్రాంతాలలో సహకార సూలు మిలులు నెలకొల్పుటకు వాటికి వాటా ధనం చెల్లించవలసినదిగా ప్రభుత్వం ప్రాథమిక సంఘాలను ఒత్తిడిచేయడం సమంజసం కాదన్నారు.

కేంద్ర చేనేత సహకారసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పండిత కవలింగం, సిద్దిపేట చేనేతకర్మాగారం ప్రసంగంలో ప్రభుత్వం ఎలా గడించినదో వివరిస్తూ సహకారసంఘాలు నాణ్యమైన సరుకులు తయారుచేసి కేంద్రమునకు సరఫరా చేయాలన్నారు.

కేంద్రసంఘ కార్యదర్శి శ్రీ కె. వీరస్వామి శ్రీకైలం ప్రసంగిస్తూ కార్యకర్తలలో నిరుత్సాహాన్ని పారద్రోలి నాణ్యమైన సరుకులు తయారు చేయాలన్నారు. దాదాపు పదిన సంఘ సభ్యులుండి బట్టి తంగా వసూళ్ళు చేయాలన్నారు. నల్లగొండలో చేనేత విద్యార్థుల వసతిగృహం ఏర్పరిచి నెలకొల్పుటకంటే విపరిస్తూ సిద్దిపేటలో కూడా అలాంటివానిని నెలకొల్పాలని సూచించారు.

సమ్మేళన అధ్యక్షులు శ్రీ వంతం పాపయ్య తమ ఉపన్యాసంలో చేనేతవారు చేస్తున్న ఉత్పత్తులు మిల్లుదారులపై ఆధారపడి రంగులు వెలిసి పోకుండా పన్నుక నాణ్యము గల సరుకును తయారు చేయుటకు సంఘ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మరమగాల అవసరతను వివరించి చేనేత సంఘాలలో వారిని ప్రవేశ పెట్టాలన్నారు. వార్పింగ్ వైపింగ్ స్టాంటు కూడా ప్రతిజిల్లాకు ఒకటైన యుండాలన్నారు.

తర్వాత చేనేత సంఘాలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను గూర్చి తీర్మానాలు చేయుటకు అయిదు గ్రూపులు ఏర్పరిచి చర్చలు జరిపారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం రిబేటు. రిజర్వు బ్యాంకుల ద్వారా లభించవలసిన అప్పులు గూర్చి, విద్యార్థి వసతిగృహాన్ని గూర్చి, వచ్చే ప్రణాళికలో అధిక మగ్గాలు ప్రవేశంతో చేనేతరంగాన్ని ఎలా సమర్థవంతంగా చేయాలో తీర్మానాలు చేసి సమ్మేళనంలో ఆమోదింపజేశారు.

శ్రీయోత రామచంద్రం అధ్యక్షులుగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

కాకినాడలో ఐక్య పౌరసహాయక కమిటీ నిర్మాణ సన్నాహం

కాకినాడ, జూలై 11

వివిధ ప్రజా సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి గల అవకాశాలను పరిశీలించి, ఒక సంయుక్త కార్యక్రమాన్ని రూపొందించడానికి కాకినాడలో జూలై 14 న సుప్రసిద్ధ దాతర్డు శ్రీ దుర్గాశేట్ అప్పారావుగారు అధ్యక్షతన వివిధపార్టీల సమావేశం జరిగింది.

సమావేశానికి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ స్వతంత్రపార్టీ, ప్రజాసోషలిస్టు, జనసంఘాలు సంబంధించినవారు, ఏ పార్టీ రాజకీయాలతో సంబంధం లేనివారు హాజరయ్యారు.

సమావేశంలో జరిగిన చర్చలలో డాక్టరు పి. వి. యస్. రాజు, శ్రీ కట్టూరి సుబ్బారావు (శ్రీ కాకా జార్జనరావు, డాక్టరు యం. కె విశ్వనాథం, శ్రీ యస్. కాకారావులు, శ్రీ సైదా వెంకటనారాయణ, అడ్వొకేట్ శ్రీ వి. యస్. శర్మ, శ్రీ వి. వి. రమణ, శ్రీ యం వి. కాశీ, శ్రీ యస్. కృష్ణకాశీ, శ్రీ పి. యస్. శర్మ ప్రభృతులు పాల్గొన్నారు.

(శ్రీ యం. పి. కాశీ (స్వంత్ర) తనసమావేశాన్ని ఏర్పాటు చేసారు.

జూలై 25 వ తేదీ లోపున పౌర సహాయక కమిటీని ఏర్పరచడానికి అవసరమైన ప్రతిపాదనలు చేయడానికిగాను శ్రీ యం. వి. కాశీ కన్వీనరుగా, డాక్టరు పి. వి యస్. రాజు, శ్రీ కాకా జార్జనరావు, శ్రీ సి. యస్. శర్మ, శ్రీ సైదా వెంకట నారాయణార్లతో ఒక తాత్కాలిక కమిటి ఏర్పరచింది

విజయవాడ టెలిగ్రాఫ్ ఇంజనీరింగు ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం

విజయవాడ, జూలై 11

అఖిల భారత టెలిగ్రాఫ్ యింజనీరింగు మూడవ తరగతి ఉద్యోగుల సంఘ విజయవాడ బ్రాంచి వార్షిక మహాసభ జూలై 16 న యిక్కడ జరిగింది. సభకు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రాజమండ్రి టెలిగ్రాఫ్ ఇంజనీరింగు డివిజన్‌ను వెంటనే ఏర్పర్చవలసిందిగా తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ అంతకూ కలిసి ఒక డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. టెలిఫోన్ ఆపరేటర్లను, టైపు సెట్లు గుమాస్తాలను కలిపివేయ్యాలని మరొక తీర్మానంలో కోరారు.

డివిజనల్ కార్యద

రేడియో

శుక్రవారం — జూలై 22
శక 1888 ★ ఆషాఢ 30

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము; 7.40 వేణువు; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 హైద్రాబాద్ వరి; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 రాష్ట్రగానం; 12.15 దేశభక్తి గీతం; 12.30 కార్మికులకు; 1.00 వనితా వాణి; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హై. రిలే; 6.00 ఆం. వా: 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం.వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 పంట సీమలు; 7.00 తె. వా; 7.15 దీక్ష: 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 రూపకం; 7.45 వీణ; 8.30 తిరిగిరాని రిలే; 8.55 ఈ రోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా; 9.15 విమర్శనలు; 9.20 విరాగి సంగీతము; 9.30 హై. రిలే; 10.00 కోకా నృత్యతి; 10.30 ఆం, వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 ఎ. వలె; 7.40 విరాగి సంగీతం; 7.45 సంగీత శకలం; 8.00 ఆం. వా; 8.15 హిం. వా: 8.30 బయాలీ; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వి. వలె: 1.30 ఆం. వా; 1.40 చిత్రపటీసే; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా: 2.20 ప్రాదేశిక సంగీత; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం; 5.50 పద్యపఠనం; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపటి మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్యప్రకటనలు; 7.30 వి. రిలే; 7.45 కర్ణాటక సంగీతం; 8.30 ఆంగ్లమున చర్చ; 8.55 ఈ రోజు పార్లమెంటులో; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 సాహిత్య నందిని; 10.00 బయాల్; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి

హైద్రాబాద్ - (బి)

కడప

388.3 మీ. (900 కిలో సై.)
సాయంత్రం 5.30 నుండి రా॥ 10.35 వరకు శనివారములు మాత్రము
(సా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 9.30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
ఉదయం: 6.30 హై.ఎ.వలె; 7.45 సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై)
8.00 హై.ఎ.వలె; 8.35 గాత్రసంగీతం; 9.00 ప్రసార సమాప్తి.
42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]
మధ్యాహ్నం: 11.45 హై. ఎ. వలె. 12.05 ప్రసార సమాప్తి.

12.30 హై. ఎ. వలె; 2.10 వాద్య సంగీతం: 2.20 హై. ఎ, వలె; 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)
సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె.వా: 7.15 హై.ఎ.వలె; 8.15 విమర్శనలు; 9.20 విరాగిసంగీతం; 9.30 హై. ఎ. వలె; 10.00 వయోలిన్; 10.30 హై.ఎ. వలె, 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, పంగిగానం; 7.00 తె.వా;(193.5మీటర్లపైగూడా.) 7.15 సంగీతమంజరి; 7.30 నాదస్వరం; 8.00 ఆం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ శెయిదిగీత్; 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా. 2.00 గోటువాద్యం; 2.30 విరామసంగీతం; 2.40 పాఠశాలలకు. 3.00 ప్రసార సమాప్తి.
(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడా)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం.వా: 6.05 ప్రాంతీయ శెయిదిగీత్, (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6.40 విరామ సంగీతం, 6.45 నాదస్వరం; 7.00 తె. వా; 7.15 గీతమాలిక, 7.30 జయభేరి రూపకం. 7.45 గీతమాలిక; 8.00 అంశ్ల ప్రసంగం; 8.10 విరామ సంగీతం. 8.15 పదుమగీతం; 8.30 ఆంగ్లమున చర్చ; 8.45 విరామ సంగీతం, 8.50 ప్రతిబింబములు 9.00 ఆం. వా. 9.15 పుస్తకములు, 9.20 విరామ సంగీతము 9.30 పాశ్చాత్య సంగీతం. 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి

మన విదేశీ వాణిజ్యంలో సోషలిస్టు దేశాలకుగల స్థానం

స్టాకీవియట్ యూనియన్‌తోనూ, తూర్పు యూరప్ దేశాలతోనూ వర్తకం మన దేశానికి ఎన్నోవిధాల ప్రయోజనం చేకూర్చిందనేది నిర్వివాదాంశం. 1959-1965 సంవత్సరాల మధ్య యీ దేశాలకు మన ఎగుమతులు 33 కోట్ల నుండి 153 కోట్ల 60 లక్షల మేరకు అభివృద్ధి చెందాయి. మన మొత్తం ఎగుమతుల్లో యీ మండలం వాటా 0.6 శాతం నుండి 19 శాతానికి పెరిగింది. ఈ మండలంలో మన వర్తకం మరీ విడంగా కూడా మనకు చాలా లాభించింది. మన సాంప్రదాయిక ఎగుమతి సరుకులకు మాత్రమేగాక, సాధారణ కరెన్సీ ప్రాంతాల్లో కొనుగోలు లేని మన కొత్త సరుకులకుకూడా మార్కెట్ లభించింది. ఈ మండలంనుండి రూపాయి చెల్లింపుతో మనకు అవసరమైన అనేక ముడిసరుకులను, యంత్రాలను, యితర అత్యవసర సరుకులనుతెప్పించుకోవడానికి వీలైంది.

ఈ కొత్త మండలంతో మన వాణిజ్యాభివృద్ధి క్రమంగుడుపడని కొండరు లేకపోలేదు. ఈ దేశాలకు మన ఎగుమతుల ద్వారా కొన్ని యితర దేశాలను నష్టపరచుతున్నామనీ, ఈ దేశాల నుండి మన దిగుమతులు చాలా ప్రియంగా వుంటున్నవనీ, మన దేశంలో తయారయ్యే సరుకులే కొన్నింటిని వృథాగా దిగుమతి చేసుకుంటున్నామని వాదు విమర్శిస్తున్నారు. ఇలాంటి విమర్శలు చేస్తున్నది వాణిజ్య వర్గాలు మాత్రమే కాదు. కొన్ని అధికార కమిటీలు కూడా యీ ధోరణిలోనే విమర్శలు చేశాయి. ఉదాహరణకు రూపాయి చెల్లింపు పద్ధతిపైన జరిగే మన వాణిజ్యంపై విస్తృతమైన జరిగిన, ఎగుమతి - దిగుమతుల విధాన కమిటీ (1962), మన అంతర్జాతీయ వాణిజ్యం గురించి పరిశీలించిన సందర్భంలో (1964) లోక్‌సభ అంచనాల కమిటీ రూపాయి వర్తక ఒప్పందాల అమలు విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలనీ, మన విదేశ వాణిజ్యం మనదేశ ప్రయోజనాలను అనుసరించి పెంపొందేలా జాగ్రత్తలు తీసుకోవాలని అభిప్రాయపడినాయి.

వాణిజ్య మంత్రిత్వ శాఖ సమీక్ష

భారత ప్రభుత్వవాణిజ్యమంత్రిత్వశాఖతన జాతీయార్థిక నివేదికలోతూర్పు యూరప్‌దేశాలతో మన వర్తకం తీసిన నివేదికనుచేసి, ఈ విషయాలకు, ఈ ధోరణులకు ఆస్కారం లేదని స్పష్టం చేసింది.

మొదటి అంశం, తూర్పు యూరప్ దేశాలకు మన ఎగుమతులవల్ల యితర మండలాలకు ఎలాంటి నష్టమూ వాటిల్లడంలేదు అని యీ నివేదిక చేర్చి చెప్పింది. ఉదాహరణకు 1964 - 1965 సంవత్సరాల మధ్య తూర్పు యూరప్ దేశాలకు మన జనవరి సరుకుల ఎగుమతి పెరుగుదల రు 28.72 కోట్లనుండి రు. 31.43 కోటు మాత్రమేకాగా మిగతా ప్రపంచ దేశాలకు వీటి ఎగుమతులు రు. 132.23 కోట్లనుండి రు. 152.95 కోటు మేరకు పెరిగాయని ఈ నివేదిక తెలియజేసింది. మన ఎగుమతుల సరళిని ఈ క్రింది పట్టిక తెలియజేస్తుంది.

సరుకులు	తూర్పు యూరప్‌కు ఎగుమతి		మిగతా ప్రపంచ దేశాలకు ఎగుమతి	
	1964	1965	1964	1965
జనవరి సరుకులు	28.72	31.43	132.23	152.95
పదును చేయని పేక దర్మాలు	5.26	6.04	2.17	2.36
నూనె విత్తు	20.78	19.84	17.01	16.24
మిరియాలు	3.65	4.12	1.93	5.65
జీడిమామిడి పొట్టు	6.76	9.05	19.31	20.31

(ఎగుమతులు కోట్ల రూపాయల్లో)

దేశంలోఉత్పత్తి తగ్గినందువల్లనే తూర్పు యూరప్‌కు, యితర దేశాలకు గూడా పిట్టు ఎగుమతులు తగ్గాయి మిగతా సరుకుల ఎగుమతులు రెండు మండలాలకూడా పెరిగాయి అని యీ నివేదిక తెలిపింది.

వాణిజ్య మంత్రిత్వశాఖ పేర్కొన్న సరుకుల ఎగుమతులు మాత్రం పై రెండు మండలాలకూడా పెరిగివుండవచ్చు. ఐతే 1964-65 సంవత్సరాలమధ్య, డాలర్ స్టెర్లింగ్ మండలానికి ఇతర సరుకుల ఎగుమతులుమాత్రం నిలకడగా వుండిపోవడమో, తగ్గిపోవడమో జరిగింది. ఈ మండలానికి మన దిగుమతులు యీ క్రింది విస్తృతిలో తగ్గాయి:

	1964 (కోట్ల రూపాయిల్లో)	1965
బ్రిటన్	170.99	150.75
యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలు	60.22	55.22
మిగతాపశ్చిమయూరప్	19.30	17.82

రూపాయి మారకపు మండలానికిడాలర్-స్టెర్లింగ్ మండలానికి ఎగుమతుల మధ్య వ్యత్యాసం "ప్రాధాన్యత" కుంటైనంది. అందుకని మన మొత్తం ఎగుమతుల పెరుగుదల, తద్వారా మొత్తంగా లభించే మారకద్రవ్యం వనరుల గురించి మాత్రమే పట్టింపు చూపాలి. అంతేగాని యీ మండలాల మధ్య విభజన గురించి పట్టింపు అవసరం లేదు. అని యీ నివేదిక తెలియజేసింది. ఈ సూత్రీకరణలో కొంత ఆసక్తానికి, సాధారణ కరెన్సీ మండలానికి మన ఎగుమతుల ఆవశ్యకతను తక్కువ అంచనా వేసే ప్రమాదానికి అవకాశం వుంది. గత సెప్టెంబరులో యీ దేశాలనుండి వచ్చే సహాయం నిలిచిపోవడముతో మన ఆర్థిక వ్యవస్థ ఎంతో కాయమారై పోయిన విషయం పరిచితమైపోతాయి. పారిశ్రామికాభివృద్ధికి మనం యీ నాటికీ ఎంతో భారీఎత్తున పశ్చిమ దేశాలపై ఆధారపడేస్థితిలో వున్నామో యీ స్థితి తెలియజేస్తుంది. ఈ సందర్భంలో కలకత్తా జూట్ సరుకుల ఎగుమతిదారుల సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. కనారియా ఈ సంవత్సరం మార్చి 20 తేదీన చెప్పిన విషయాలు గమనార్హం. "పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్ దేశాలతో మన ఎగుమతి - దిగుమతుల మధ్య వ్యత్యాసం చాలా జాస్తిగా వుంది. ఇది మనకు చాలా నష్టదాయకంగా వుంది. ఈ దేశాలతో నొకా వ్యాపారంచేసేవారు చేసే ఎగుమతుల విషయంలో యితోధిక ప్రోత్సాహం యివ్వాలి. తూర్పు యూరప్ దేశాలు కొన్ని మన జనవరి సరుకులను పశ్చిమ యూరప్ దేశాలలో ఎవరితంగా గుర్తుంచుకుంటా తర్కణలు తీసుకోవడం కూడా అవసరం, ద్విపక్ష ఒప్పందాల పరంగా కొన్ని దేశాలలో మన వర్తకం పెరుగుతూ వున్నా మనకు అత్యంత క్లిష్టంగా పరిణమించిన మారకద్రవ్యం కొరతకు యిదే పరిష్కారం కాదు. ఈ సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించాలి. మన మొత్తం ఎగుమతులను పెంచుకోవడంతోబాటు, తమ దిగుమతులకు స్టెర్లింగ్, డాలర్ మారకాలు మనకూర్చే దేశాలకు మన ఎగుమతులను పెంపొందించు కోవడం అవసరం."

పశ్చిమయూరప్ దేశాలకు మనసరుకుల సరఫరాపు సమస్యనుగూడా తాము క్షుణ్ణంగా పరిశీలించామని" వాణిజ్య మంత్రిత్వశాఖవారు చెబుతున్నారు. అయితే వారికి యీ విషయంలో పూర్తిగా నమ్మకంకుదిరినట్లు లేదు. ఈ మళ్లింపు విషయం చెప్పే వాటిలో 'ఆత్మస్తుతి' వుంటంటున్నాను. ఈ విధంగా మళ్లింపు జరిగిన మొత్తం మొత్తం వర్తకంలో చాలా కొద్ది మాత్రమే నంటున్నారు. ఇలాంటి విషయాల్లో అచ్చితమైన రుజువులు చూపడం కష్టంకావచ్చు. వాణిజ్య మంత్రిత్వశాఖ యీ విషయంలో జాగరూకతతో వ్యవహరించడం అవసరం.

మనతో సమాన్యార్థకమైన సంబంధాలు కలిగివుంటూ మనతో అన్ని విధాలా సహకరిస్తున్న తూర్పు యూరప్ దేశాల సహకారం మనకు లభించగలదు. తూర్పు యూరప్‌దేశాలనుండి మన దిగుమతి సరుకుల రకాలపై అధికంగా వుంటున్నవనే దురభిప్రాయాన్ని తొలగించేటందుకు గూడా యీ నివేదిక ప్రయత్నించింది. మనం యీ దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న సరుకుల్లో 60 శాతం మనకు అత్యవసరమైన పారిశ్రామిక యంత్రాలూ, తత్సంబంధమైనవీనూ. మిగతా 40 శాతం మందిసరుకులు, యితర సరుకులు.

తూర్పుయూరప్‌నుండి దిగుమతులు

(కోట్లరూపాయల్లో)

సంవత్సరం	ముడిసరుకులు, విడిభాగాలు అత్యవసర సరుకులు	యంత్రాలు పరికరాలు	మొత్తం
1962	56	49	105
1963	50	53	103
1964	52	92	144
1965	66	80	146

రెండేళ్ల ఎగుమతైనే మనం తూర్పు యూరప్‌దేశాల సరుకులు పుచ్చుకుంటున్నాం. వాటి ధరలు మిగతా దేశాల సరుకుల ధరలతో పోటీనిచే విధంగానే వుంటున్నవి. అయితే ఇప్పుడు గల్లంతు లేమైనా వుంటాయేమో అనే సందేహం. ప్రభుత్వం ఆ నిర్దిష్ట లోపాలు సవరిస్తామని చెప్తుంది అని మీడియా వారికి వాణిజ్య మంత్రిత్వశాఖవారు యిచ్చారు. ఇలాంటి ప్రకటనలు అవసరమైనవి. ఇలాంటి సరుకులు నేటికీ మనదాకా యీ దేశాలనుండి దిగుమతి చేయడమంటూ జరగడంలేదని మాకా వ్యక్తీకరించింది. ఈ స్పష్టీకరణ విషయం వాంఛనీయమే. అయితే, రోకోసభ అంచనాల కమిటి సూచించిన ఎత్తిళ్లో సరిపడాల డైరెక్టరేట్ జనరల్ రాష్ట్రాలవారికి సంబంధించిన మార్కెట్ పరిశోధన పథకం చేత యీ తరహాలకు సంబంధించి అన్ని వివరాలు సేకరించడానికి అ పథకాలు విస్తరించడం అవసరం. అ విధంగా చేసినప్పుడు విమర్శ లకు, అపోహలకు తావుండదు. మన మొత్తం విదేశ వాణిజ్యంలో (1960. ఏప్రిల్ 21 తుస్టర్స్ ఎకానమిస్టు సంచికలో) తూర్పుయూరప్‌లో మన వర్తకం స్థానాన్ని యీ క్రింది రేఖ ఎట్టకలు నివరిస్తాయి:

మన ఎగుమతులు-దిగుతులు (1965 జనవరి-డిసెంబర్)

మండలం	విలువ కోట్ల రూపాయల్లో	శాతం
(1) మొత్తం ప్రపంచ దేశాలకు ఎగుమతులు - దిగుమతులు	2221.92	100
(2) తూర్పు యూరప్ (మొత్తం)	308.03	13.87
1. బల్గేరియా	6.47	0.29
2. జెకోస్లోవేకియా	35.82	1.61
3. తూర్పు జర్మనీ	25.72	1.16
4. హంగేరి	13.33	0.63
5. పోలెండ్	22.52	1.01
6. రుమేనియా	5.31	0.23
7. సోవియట్ యూనియన్	174.03	7.83
8. యుగోస్లావియా	23.73	1.07
(3) అమెరికా	661.31	29.79
(4) బ్రిటన్	307.68	13.85
(5) పశ్చిమ జర్మనీ	160.69	7.23
(6) జపాన్	139.57	6.28

1965 సంవత్సరంలో మన ఎగుమతులు

మండలం	కోట్ల రూపాయల్లో విలువ	శాతం
1. మొత్తం అన్నిదేశాలకు	800.98	100
2. తూర్పు యూరప్‌కు మొత్తం	151.42	18.90
(1) బల్గేరియా	2.76	0.34
(2) జకోస్లోవేకియా	15.71	1.96
(3) తూర్పు జర్మనీ	14.34	1.79
(4) హంగేరి	6.35	0.36
(5) పోలెండ్	8.60	1.07
(6) రుమేనియా	4.17	0.52
(7) సోవియట్ యూనియన్	87.11	10.93
(8) యుగోస్లావియా	11.88	1.48
3. అమెరికా	146.01	18.23
4. బ్రిటన్	147.15	18.37
5. పశ్చిమ జర్మనీ	17.41	2.17
6. జపాన్	54.86	6.85

1965 లో మన దిగుమతులు

మండలం (1)	విలువ కోట్ల రూపాయల్లో (2)	వాటా శాతం (3)
1. మొత్తం అన్నిదేశాలనుండి	1420.36	100
2. తూర్పు యూరప్	156.61	11.02
(1) బల్గేరియా	3.71	0.26
(2) జకోస్లోవేకియా	20.11	1.42
(3) తూర్పు జర్మనీ	11.38	0.80
(4) హంగేరి	7.08	0.50
(5) పోలెండ్	13.82	0.98
(6) రుమేనియా	1.64	0.12
(7) సోవియట్ యూనియన్	86.82	6.12
(8) యుగోస్లావియా	11.85	0.83
3. అమెరికా	516.80	36.31
4. బ్రిటన్	160.53	11.30
5. పశ్చిమ జర్మనీ	143.28	10.09
6. జపాన్	84.71	0.60

ఈ దేశాలతో ఎగుమతి దిగుమతి మొత్తం సుమారు రు. 308 కోట్ల మేరకు మన వర్తకం జరిగింది. ఇది మన మొత్తం వాణిజ్యంలో 14 శాతం. ఇది బ్రిటన్‌తో మన వర్తకం (రు. 307.7 కోట్లు) కంటె కాస్త హెచ్చు. అమెరికా (రు. 662 కోట్లు) తరువాత కీలక రెండో స్థానం.

మన ఎగుమతుల మొత్తం అన్నిదేశాలనూ కలిపి రు. 801 కోట్లు. కాగా అందులో రు. 151 కోట్లు, అంటే 19 శాతం తూర్పు యూరపు దేశాలవే. బ్రిటన్‌కు మన ఎగుమతులు కంటే 19 శాతం, అమెరికాకు చేసే ఎగుమతులకంటే 18.2 శాతం అధికమే.

1965 సంవత్సర కాలంలో తూర్పు యూరప్ మన ఎగుమతులకు అత్యంత ప్రధాన మైన మార్కెట్‌గా అవిష్కారం చెందినట్లు స్పష్టమౌతున్నది.

మన దిగుమతుల మొత్తం యీ సంవత్సర కాలంలో రు. 1420 కోట్లు. కాగా యిందులో 11 శాతం మాత్రమే తూర్పు యూరపు దేశాలది. బ్రిటన్ నుండి చేసుకొన్న దిగుమతుల కంటే 11.3 శాతం తక్కువ. అమెరికానుండి చేసుకొన్న దిగుమతుల్లో 3 వంతుకన్నా తక్కువే.

తూర్పు మండలంలోని దేశాలను విడిగా చూచిన ఆ దేశాలతో మన వర్తకం ప్రాధాన్యత కొట్టవచ్చినట్లు తన్పిస్తుంది.

సోవియట్ యూనియన్‌తో మన మొత్తం 174 కోట్ల రూపాయల వర్తకం జరిగిన్నాం. అమెరికా బ్రిటన్ తరువాత మూడవస్థానంసోవియట్ యూనియన్‌దే. మన ఎగుమతుల్లో 3 వ స్థానం, దిగుమతుల్లో 4వస్థానం ఆ దేశానిది. నాలుగవదనం 20 కోట్ల రూపాయలకు పైగా వర్తకం చేసే ప్రమాణంలోని 15 దేశాలలో జకోస్లోవేకియా పోలెండ్, యుగోస్లావియాలు అగ్రతాంబూలం పుచ్చుకున్నవి. (సశేషం)

ఇష్టంవచ్చిన రేటు వసూలు చేస్తున్న లాంచీ యజమానులు

రాజమండ్రి, జూలై 18

రాజమండ్రినుండి భద్రాచలం వగైరా ప్రాంతాలకు పోయే లాంచీ సర్వీసులలో యజమానులు తమ యిష్టంవచ్చిన రేట్లు వసూలుచేయడం, ఓవర్‌లోడు చేయడం సాగిస్తున్నారు.

ఉదాహరణకి రాజమండ్రి విశాలాంధ్ర విలేకరి తనలో 16 వ తేదీని దేవీపట్నం నుండి కచ్చులూరికి అక్కడి గోదావరి మెయిన్‌లాంచి సర్వీసులోనెంపిన శేషనాయక లాంచీపై ప్రయాణం చేశారు.

మెలాంచిలో విశాలాంధ్ర విలేకరి, మరొకరికి రెండు టిక్కెట్లకు రెండు రూపాయలు పుచ్చుకున్నారు. దేవీపట్నం నుండి కచ్చులూరుకు 6 మైళ్ళు. అంటే మైలుకి 18 పైసలు వసూలు చేశారన్నమాట.

తిరిగి అదేరోజున ఆయన, మరొకరు భద్రాచలం మెయిల్ లాంచి సర్వీసులో ప్రయాణం చేశారు. ఇద్దరికీ 1.50 పైసలు పుచ్చుకున్నారు.

అంటేరాక లాంచీలలో ఎదిస్థితిలోల్లో వారి చిత్తం వచ్చినట్లు రేట్లు వసూలు చేస్తున్నారని తెలిసింది. (ఎ.పి.)

హైస్కూలు భవన ప్రారంభోత్సవం

విశాఖపట్టణం, జూలై 19

విజ్యంపేట హైస్కూలు భవనానికి జూలై 14 న విశాఖపట్టణంజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సాగి నీలకంఠరాజు ప్రారంభోత్సవం చేశారు. విజ్యంపేటం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ పాత్రుడు అధ్యక్షత వహించారు.

విజ్యంపేట గ్రామస్థులు పాఠశాల భవన నిర్మాణానికి ఐదు యకరాల భూమి, రు. 6000/- రొక్కం యిచ్చారు.

తర్వాత కొత్తవలస పంచాయతీలోని అర్తినపాలెం ప్రాథమిక పాఠశాల భవనానికి కూడా జిల్లా పరిషత్తు అధ్యక్షులు ప్రారంభోత్సవం చేశారు.

గుడివాడలో ఆటల శిక్షణ శిబిరం

గుడివాడ, జూలై 19

కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ కౌన్సిల్ ఆధ్వర్యాన గుడివాడ యస్. పి. యస్. యునిసిపల్ హైస్కూలు ఆవరణలో ఫుట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, ఎథ్లెటిక్స్‌లలో జూలై 18నుండి శిక్షణ శిబిరం ప్రారంభింపబడింది. గుడివాడ మునిసిపల్ స్పెషలాఫీసరు శ్రీ యస్. రంగారావు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.

శ్రీయుతులు కరీముద్దీన్, కేశవరెడ్డి, తుర్లపాటి నాగేశ్వరరావు శిక్షకులుగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ పంపించింది.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోంది.

శిక్షణ శిబిరం అర్హనైజింగు కార్యదర్శి శ్రీ పి. పాపారావు శిక్షకులను పరిచయం చేశారు.



దేవాలయాల నిధులు : మంత్రికొక సూచన

మహాశయా,

ఇటీవల శాసనసభలో దేవాదాయ ధర్మాదాయ సంస్థల అజమాయిషీ బిల్లు ఎత్తి సందర్భంలో శ్రీ పంతా సత్యనారాయణరావు హుజూరాబాద్ దేవాలయాల మీగలు నిధులను విద్య, వైద్యం అభివృద్ధికి ఉపయోగ పడవలని సూచించారు. మంత్రి వర్గానికి సమాధానమిస్తూ కొన్ని దేవాలయాలలో మాత్రమే నిధులు మిగులు వున్నాయని, ఆ నిధులను బంగారుయాండ్ల పథకానికి ఉపయోగించారని, వున్న మిగులు నిధులను వైద్య, విద్యాసదుపాయాలకు వినియోగించుకోవడానికి నిషేధం లేదనీ అన్నారు. ఇదే నిజమైతే మంత్రి దృష్టికి ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుకు తేవలచుకొన్నాను.

మహబూబ్‌నగరజిల్లా కొల్లాపురం తాలూకా కేంద్రములో రామనందీశ్వరం అనే దేవాలయముకలదు. ఈ ఆలయ ధర్మకర్తల కమిటీ అజమాయిషీలోనే నడుస్తున్నది. కొల్లాపురం తాలూకా కేంద్రములో దాదాపు మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా రూపొందించుటకు గత 3 సంవత్సరముల నుండి పున్న ఆనావృష్టి కారణాలవల్ల తగిన నిధులు లభ్యం కానందున పై ఆలయ కమిటీ సు. 9/- వేలు ఈ దేవాలయ పంపుండి గ్రాంటు యిస్తవచ్చునని నిశ్చయించగా తీర్మానం చేసింది. జిల్లా కలెక్టరుగారా ఈ తీర్మానాన్ని బలపరుస్తూచేసిన ప్రభుత్వానికి పంపారు. కాని జరిగేదేమిటి? దేవాదాయ సంస్థ డబ్బు ఆ శాఖకు తప్ప తదితర ఏ పనులపై ఖర్చుచేయరాదనని, విద్యాభివృద్ధికి యివ్వడానికు గ్రాంటు నిరాకరించబడింది.

తీ॥ సం॥ ఇక్కడి బాలికా మాధ్యమిక పాఠశాలలో 9 వ తరగతి వెడుకొనుటకు అనుమతించబడినది. ఇది ఉన్నత పాఠశాలగా సౌష్టవంగా పెంపొందుటకు రామనందీశ్వర ధర్మకర్తల తీర్మానాన్ని, కలెక్టరుసహకారమను మంత్రిగారు మన్నించి సు. 3 వేలు సంజూరు చేసి బాలికల విద్యాభివృద్ధికి తోడ్పడుతారని విజ్ఞప్తి చేస్తున్నాను. చేతలు, మాటలలోని వ్యత్యాసాన్ని, వైరుధ్యాన్ని సవరిస్తారని ఆశిస్తున్నాను.

కొల్లాపురం బాలుర ఉన్నతపాఠశాల 10వ తరగతిలో విద్యార్థినులు 30 మందికి పైగా ఉన్నారు.

ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం బాలుర ఉన్నత పాఠశాలలో బాలికల సంఖ్య 25 పైగా యున్నచో, బాలికలకు ప్రత్యేక క్లాసును తెరవాలని, ఒక ఉపాధ్యాయిని ఏర్పాటుచేయాలని వుంది. ఇట్టి క్లాసును తెరచి దాన్ని బాలికల పాఠశాలలో 10 వ తరగతిని పుంచాలని సిఫారసు చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తువారు విద్యాశాఖ డైరెక్టరుగారికి పంపారు. విద్యాశాఖ డైరెక్టరువారు వెంటనే అనుమతించి బాలికల సత్వర విద్యాభివృద్ధికి తోడ్పడుతారని విన్నవిస్తున్నాను. దీని వల్ల బాలుర ఉన్నత పాఠశాలలో కొంత పరకు స్థలం కొరత, ఇబ్బంది తీరుతుంది. సు 3/- వేల గ్రాంటు వల్ల బాలికల పాఠశాల సత్వరంగా హైస్కూలుగా మారి అభివృద్ధిజెందు కృషికి ఎంతేని తోడ్పడుతుంది.

ఇదే విధంగా ఈ తాలూకాలోని సింగవట్నం గ్రామములో పెద్ద దేవాలయ మనుంది. దీని ఆదాయము సాలీనా సుమారు 8 వేలు, ఈ ఆలయానికిధర్మకర్తల కమిటీవేసిన బట్టలతోగా మిగులు డబ్బును ఇక్కడి గ్రామములో నున్న ఉన్నత పాఠశాలాభివృద్ధికి తోడ్పడవచ్చును. 7 సం॥ నుండి పండాయతీబోర్డు, గ్రామము సబ్సిడీ ప్రభుత్వ వృద్ధికి యీ విషయం తెచ్చారు. సంవత్సరాల కొలది విచారణ తతంగము జరగనుండింది. ధర్మకర్తల కమిటీ నియామకాన్ని గురించి అసెంబ్లీలోకూడ ప్రశ్నలు వేయబడినవి. కాని నేటికీ గొంగడి వేసిన బోటనేవుంది. ఇది పరిపాలనా యంత్రాంగపు దౌర్బల్యస్థితి. తీ॥ నాటైనా ధర్మకర్తల కమిటీవేసిన మిగులు ధనాన్నిఉన్నతపాఠశాల సంపూర్ణ సౌష్టవాభివృద్ధికి ఉపయోగిస్తారని ఆశించవచ్చునా? నేటి తీవ్ర అనావృష్టి, అకాల పరిస్థితుల దృష్ట్యానైనా తత్ శాఖా మాత్యులు తగువర్యలు తీసుకొని న్యాయము కల్గిస్తారని ఆశించవచ్చునా? ఇట్లు,

కె. గోపాలరావు,
జిల్లా రైతుసంఘ ప్రచారకార్యదర్శి.

నాన్‌డిటెయిల్డు కోర్సును రద్దు చేయాలి

మహాశయా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖవారు యీ 1966-67 సంవత్సర సిలబస్‌లో మొదటి ఫారం విద్యార్థులకు ఇంగ్లీషుయందు పాఠ్య గ్రంథము కాక మరి అదనముగా రెండు సప్లిమెంటరీచ్చు నాన్ డిటెయిల్డు కోర్సు క్రింద చేర్చినారు. ఇట్లు చేయుటలో, ప్రభుత్వము విద్యార్థులకు తగిన విద్యాధికారి పుస్తకాలు పంపిణీ చేయక ఎంతమాత్రము పరిశీలించినట్లు కనపడదు. అసలు ఇంగ్లీషు పాఠ్య గ్రంథము దమపుటకు కూడా డ్రాలు లేని మొదటి ఫారం విద్యార్థులు వాటినెట్లు చదివి పరీక్షలలో జయము గాంచగలరో అర్థము గాకున్నది. పరీక్షలు యీ సంవత్సరము సెప్టెంబరే పాఠశాలలయందు చేసిన విద్యార్థులలో ఎక్కువ భాగము లోగడ వారు చదివిన ప్రాథమిక పాఠశాలలయందు అయిదవ తరగతి తృతీయస్థానము రిజర్వుడ్ పొంది వాటి ఆధారముతో చేర్చుకొన బడినవారు, మిగిలినవారు అయోపాఠశాలల యందుమరుపటిన ప్రవేశపరీక్షలలోగెలుచ

ఖర్చు తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

రెవెన్యూ ఖాతాక్రింద 3శాతం, పెట్టుబడుల ఖాతాక్రింద 5 శాతం బడ్జెట్‌లో కోత

న్యూఢిల్లీ, జూలై 19

రెవెన్యూ ఖాతా క్రింద 3 శాతం, పెట్టుబడుల ఖాతా క్రింద 5 శాతం బడ్జెట్‌లో సాధారణ కోత పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రధాని ఇందిరాగాంధి ఈరోజు ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రకటించారు.

ఇవికాక, వివిధ మంత్రిత్వశాఖల ఖర్చును సీ మేరకు తగ్గించవలసిన దీలపుటంపై పరిశీలించటం జరుగుతుందని ఆమె అన్నారు

ప్రయాణాల అలవెన్సులు, ప్రభుత్వ శాఖల వినియోగం, ఇతర అంశాలపై కోత ఉంటుందని చెప్పారు. ఈ చర్యలవల్ల పెద్ద మొత్తాలు కలిసొస్తాయని, పొదుపరి తనమనే వాతావరణం ఏర్పడటానికి వీలు వుంటుందని అన్నారు.

ప్రభుత్వ ఖర్చులో పొదుపును పాటించే విషయంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీక్షతో పని చేయవలసివుంటుందని స్పష్టం చేసారు.

"అభివృద్ధి కార్యక్రమాలను వాయిదా వేసుకునే పద్ధతిలో పొదుపు అనేది జరగరాదు. లేక సిబ్బందిని పనిలేని తొలగించే పద్ధతి లోనూ ఉండరాదు. అలా చేయకుండానే పొదుపుకు అనేక అవకాశాలున్నాయి" అని అన్నారు.

ఏ విధంగా ప్రభుత్వ ఖర్చును తగ్గించుకోవటం సాధ్యం అనే విషయమై ఈరోజు సమావేశం 2 గంటలసేపు ముఖ్యమంత్రులు చర్చలు జరిపారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రపతి పాలనవున్న కేరళ, పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు కూడా సమావేశంలో పాల్గొంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వుబ్యాంకునుంచో ఓవర్‌డ్రాఫ్ట్ చేసే అలవాటును మానుకోవాలని, ప్రధాని, ఆర్థికమంత్రి లియవుతూ కోరారు. ఆర్థిక వ్యవహారాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ క్రమశిక్షణ పాటించాలని కోరారు.

రాష్ట్రప్రభుత్వంతో ముందుగా సంప్రతించకుండా కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు కరువుభత్యాన్ని పెంచరాదనే షరతుపై ముఖ్యమంత్రులు కేంద్రప్రభుత్వం సూచించిన వ్యయకర్తన ప్రతిపాదనలను స్థూలంగా ఆమోదించారు.

కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా తమ ఉద్యోగుల కరువుభత్యం పెంచుతూ వున్నందువల్ల రాష్ట్రప్రభుత్వోద్యోగులు తమ కరువు భత్యంకూడ పెంచాలని ఒత్తిడి చేస్తున్నారనీ, వారి కోర్కెలను తాము తీర్చ శాలమన్నామని ముఖ్యమంత్రులు వాదించారు.

ముఖ్యమంత్రుల వాదనతో ఆర్థికమంత్రి ఏకీభవిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించకుండా తాము డి. ఏ. విషయంలో ఎట్టి నిర్ణయము చేయబోమని హామీఇచ్చారు.

భవనాలపై ఖర్చు 15 శాతం తగ్గింపు

రెవెన్యూ సెట్టుబడి ఖాతాల కింద ఖర్చులు తగ్గించుకోవడమేకాక, సిబ్బంది విస్తరణపై పరిమితి విధించడం అవసరమనీ, ప్రభుత్వ భవనాలు మొదలగు సివిల్ వర్క్స్‌పై వ్యయాన్ని 15 శాతం తగ్గించుకోవాలని ప్రధాని ఇందిరా గాంధీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు తమ బడ్జెట్‌లను పునఃపరిశీలన చేయడానికి ముఖ్యమంత్రులు అంగీకరించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం రిజర్వు బ్యాంకు నుండి ఓవర్‌డ్రాఫ్టుల రూపములో రు. 94 కోట్లు పుచ్చుకొన్నాయనీ, ఈ విధమైన ఓవర్ డ్రాఫ్టులకు పరిమితి విధించాలనీ ఆర్థికమంత్రి సూచించారు.

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంపై చర్చలు

హైదరాబాద్, జూలై 19

నాల్గవ ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం గురించి, విద్యుత్ కొరత గురించి కేంద్ర నీటిపారుదల,విద్యుచ్ఛక్తి స్టేట్‌మంత్రి డాక్టర్ కె.యల్. రావు నేడు రాష్ట్ర విద్యుత్‌బోర్డు అధ్యక్షులతోనూ, ఇంజనీర్లు, అధికారులతోనూ చర్చలు జరిపారు.

కనీసావసరాలకు సరిపడా విద్యుత్‌ను సమకూర్చే విషయం గురించి, అందుకు కావలసిన మిషన్లు గురించి ప్రధానంగా చర్చలు జరిగినవని, తర్వాత శ్రీ రావు పత్రికల వారితో అన్నారు.

కనీస అవసరాలను తీర్చాలన్న గుణనీయమైన కృషిని చేయవలసివుంటుందని ఆయన తెలిపారు. దేశం మొత్తంమీద విద్యుత్ కొరత విషయంలో ఆంధ్ర దాన్ని దెబ్బతిన్నదని చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న విద్యుత్ 300 మెగావాట్లని, గ్యాస్ టర్బయిన్లు చాలవరకు నిలిచిపోయే స్థితికి వచ్చాయని అన్నారు.

కొత్తగూడెం, రామగుండం, విజయవాడ, తిరుపతి థర్మల్ ప్రాజెక్టులు ఎలా త్వరగా పూర్తిచేయటమే క్లిష్ట పరిస్థితిని నివారించగానికి మార్గమని అన్నారు.

నాల్గవ ప్రణాళికాకాలానికి రాష్ట్రంలో కనీసం 1200 మెగావాట్ల విద్యుత్‌నయినా అభివృద్ధి చేయగల్గాలని చెప్పారు.

రాజోలిబండ కెనాల్ క్రింద సాగుదార్లపై పెనాల్టీల రద్దు

ప్రదేశ్ రైతుసంఘకార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుహర్షం

హైదరాబాద్, జూలై 19

రాజోలిబండ కెనాల్ తదితర నీటి పారుదల పనుల క్రింద రైతులపై విధించిన పెనాల్టీ లన్నింటినీ రద్దుచేస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసికొనడం హర్షణీయమని ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు (యం. యల్. సి.) నేడిక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రి సకాలంలో ఈ నిర్ణయం తీసుకొన్నారని ఆయన అన్నారు.

"వివిధ నీటిపారుదల పథకాల పని పరిస్థితులను గురించి పరిశీలన జరిపే నిమిత్తం ముఖ్యమంత్రి ఒక కమిటిని నియమించడమే నేడున్న ప్రధాన సమస్య అని వారు అన్నారు.

కొంతమంది పారిశ్రామిక దారులు సరుకుల ధరలను ప్రకటించినా, అంతకంటే యెక్కువ ధరలకు అమ్ముతున్నారన్నారు. కరువుభత్యం విషయంలో దేశమంతటా ఒకే విధానముండాలన్నారు.

రూక విలువ తగ్గింపు నిర్ణయాన్ని సమర్థిస్తూ హర్షాతిశయ శ్రీ అశోక్ మెహతా ప్రసంగంలోని ప్రధానాంశాలు:

ఈ నిర్ణయం వల్ల విదేశీ రుణ భారం పెరిగే మాట వాస్తవమే. అయితే నీటి సరుకుల ఎగుమతులద్వారా తీర్చగలం. రూక విలువ తగ్గింపు సత్ఫలితాలు చేతికందడానికి కొంతకాలం పడుతుంది. కొంతకాలం అయిన తరువాత దేశంలో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు హెచ్చుతాయి. దిగుమతి సరకులకు ప్రత్యామ్నాయంగా దేశంలోనే సరకులు ఉత్పత్తి కాగలవు.

నాల్గవ ప్రణాళిక విదేశీ సహాయంపై ఆధారపడుతున్న మాట నిజమే. ఎన్ను డు లేనంత విదేశీసహాయం మనంఆర్థిస్తున్నాము. అయితే ప్రణాళిక అమలు జరిగిన తరువాత విదేశీసహాయ అవసరం క్రమేపీతగ్గిపోతుంది.

రూక విలువ తగ్గింపు తరువాత దేశంలో ధరల పెరుగుదల "బహుస్వల్పం" గావుండని సభ్యపబెంగాల్ ప్రధాని పి.సి.సేన్ అన్నారు.

వినిమయదారుల స్థోమతను స్థాపించే విషయానికి ప్రత్యేక ప్రాధాన్య మిస్తున్నామని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అన్నారు

వచ్చేసమావేశం ఆగస్టు 20న జరుగుతుందని ప్రకటన

వచ్చే కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఆగస్టు 20 న ఢిల్లీలో జరుగుతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేటి కార్యవర్గ సమావేశం అనంతరం ప్రకటించారు.

రూక విలువ తగ్గింపుపై:

కాంగ్రెస్ కార్యవర్గం ఎట్టి తీర్మానమూ చేయదట

కాంగ్రెస్ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 20

రూక విలువ తగ్గింపుపై కాంగ్రెస్ కార్యవర్గం చర్చించడంలో ఉద్దేశ్యం ఆ సమస్యపై తీర్మానచేయడం కాని ఎట్టి నిర్ణయంచేయడం కాని కాదని కార్యవర్గ ప్రతినిధి నేడిక్కడ అన్నారు. రూకవిలువ తగ్గింపు అనంతర పరిస్థితిపరిశీలించడమేసమావేశఉద్దేశ్యమన్నారు.

నేటి కార్యవర్గ సమావేశంలో ప్రధాని ఇందిరాగాంధీకాని, అధ్యక్షులు కామరాజ్‌గాని ప్రసంగించలేదు. శ్రీ కామరాజ్ సమస్యకు సంబంధించిన కొన్ని వివరాలిచ్చి తెలుసుకొన్నారు.

ప్రత్యేకాహ్వానంపై సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు దరలను అదుపు చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. రూక విలువ తగ్గింపును సమర్థిస్తూ శ్రీ అశోక్ మెహతా మాట్లాడారు.

రైల్వేశాఖమంత్రి త్రిభువన్ సింగ్ రూక విలువ తగ్గింపు నిర్ణయాన్ని విమర్శించారు. దేశంలో తగినంత ఆహార నిలువలు లేవు కనుకనే పుంజుకోనే పుందని అన్నారు.

ముఖ్యమంత్రుల అభిప్రాయాలు

రూక విలువ తగ్గింపువల్ల వ్రణాళికా వ్యయం పెరుగుతుందనీ, ప్రతిపాదిత ప్రణాళికా పథకాలకై ఏటా అనేక కోట్ల అదనంగా ఖర్చుపెట్టవలసి వస్తుందని ముఖ్యమంత్రులు అన్నారు. ప్రజలు వాడే సరుకులపై ధరలపై కరఖ్రోలుంగా అన్నారు.

దేశంలో ధరలు పెరగకుండా ఆర్థికట్టడమే నేడున్న ప్రధాన సమస్య అని వారు అన్నారు.

కొంతమంది పారిశ్రామిక దారులు సరుకుల ధరలను ప్రకటించినా, అంతకంటే యెక్కువ ధరలకు అమ్ముతున్నారన్నారు. కరువుభత్యం విషయంలో దేశమంతటా ఒకే విధానముండాలన్నారు.

రూక విలువ తగ్గింపు నిర్ణయాన్ని సమర్థిస్తూ హర్షాతిశయ శ్రీ అశోక్ మెహతా ప్రసంగంలోని ప్రధానాంశాలు:

ఈ నిర్ణయం వల్ల విదేశీ రుణ భారం పెరిగే మాట వాస్తవమే. అయితే నీటి సరుకుల ఎగుమతులద్వారా తీర్చగలం. రూక విలువ తగ్గింపు సత్ఫలితాలు చేతికందడానికి కొంతకాలం పడుతుంది. కొంతకాలం అయిన తరువాత దేశంలో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు హెచ్చుతాయి. దిగుమతి సరకులకు ప్రత్యామ్నాయంగా దేశంలోనే సరకులు ఉత్పత్తి కాగలవు.

నాల్గవ ప్రణాళిక విదేశీ సహాయంపై ఆధారపడుతున్న మాట నిజమే. ఎన్ను డు లేనంత విదేశీసహాయం మనంఆర్థిస్తున్నాము. అయితే ప్రణాళిక అమలు జరిగిన తరువాత విదేశీసహాయ అవసరం క్రమేపీతగ్గిపోతుంది.

రూక విలువ తగ్గింపు తరువాత దేశంలో ధరల పెరుగుదల "బహుస్వల్పం" గావుండని సభ్యపబెంగాల్ ప్రధాని పి.సి.సేన్ అన్నారు.

వినిమయదారుల స్థోమతను స్థాపించే విషయానికి ప్రత్యేక ప్రాధాన్య మిస్తున్నామని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అన్నారు

బొంబాయిలో భారీ వర్షాలు

పల్లపు ప్రాంతాలన్నీ జలమయం

బొంబాయి, జూలై 19

నిన్న, ఈ రోజు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతుండటంతో బొంబాయి నగరంలో సాధారణ ప్రజా జీవితానికి ఇబ్బందులు ఎదురయ్యాయి.

బొంబాయి దక్షిణ శివార్లలో గడిచిన 24 గంటలలో 13 దుర్కుల వర్షం పడింది. నగరంలోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

వర్షంతోపాటు పెనుగాలులు వీస్తున్నాయి. రైల్వేలైన్లు నీటమునిగిపోయి వుండటంతో బండ్లను అతి జాగ్రత్తగా పోనియ్యవలసి వస్తున్నది. కొన్ని బస్సు నిలిచిపోయాయి.

ఉత్తర బొంబాయిలో నీటిబస్సులు చాల రూట్లలో తిరగటంలేదు.

బొంబాయి హార్బరులో ఎగుమతి, దిగుమతి పని నిన్న ఈ రోజు నిలిచిపోయింది. 24 సరకుల ఓడలు, నాల్గు ధాన్యంఓడలు హార్బర్‌లో కాలేక సముద్ర మధ్యలోఉండిపోవలసి వచ్చింది, నగరానికి నీటిసరఫరా చేసే సరస్సుల ప్రాంతంలో కూడా మంచి వర్షాలుపడి, నీటిమట్టం పెరిగింది. విమాన రాకపోకలకుకూడా నేడు అంతరాయం ఏర్పడింది.

అమెరికా అంతరిక్ష యాత్రికుల అద్భుత కృత్యం

రాకెట్‌తో తాము పయనిస్తున్న అంతరిక్షనౌక అనుసంధానం

కేప్‌కెన్నెడీ, జూలై 19

అమెరికా ఈ రోజు అంతరిక్షంలోకి పంపిన జెమినీ - 10 నౌకలో పయనించిన ఇరువురు యాత్రికులు రోదసి యానంలో నూతన విజయాన్ని సాధించారు.

తమ నౌకకు ముందే ప్రయోగించబడి భూప్రదక్షిణం చేస్తున్న రాకెట్‌తో తమ నౌకను వీరు అనుసంధించగల్గారు.

తర్వాత రాకెట్ యింజనును పనిచేయించి, తమ పరిభ్రమణ మార్గం వీరి తన్నుగా వైకెగిరి మరింత ఎత్తున అంతరిక్షనౌకలో భూప్రదక్షిణ ప్రారంభించారు.

వీరు 472 మైళ్ళ ఎత్తున వెళ్ళగల్గారు. ఇంత ఎత్తున అంతరిక్షంలో విహరించటం ఇదే ప్రథమం.

జెమినీ మొత్తం మూడు రోజులు అంతరిక్షంలో వుంటుంది. ఈ కాలంలో అంతరిక్ష యాత్రికులు నిర్వహించవలసిన కర్తవ్యాలలో నేటిదే క్లిష్టతరమైనది.

అంతరిక్ష యాత్రికుల పేర్లు జాన్‌యంగ్, మైకేల్ కాలిన్స్.

ఇరువు ఇరువు మానవులు అంతరిక్ష యానంలో, రాకెట్ యింజనును తంత్రాలు చేయటం,మొదలైన పనులకు నేటి ప్రయోగం బల్ల అవకాశం ఏర్పడుతుంది.

కెలోసు, అంతరిక్షనౌకలో ఆనందించే పనిని జాన్‌యంగ్ నిర్వహించారు.

మైకేల్ కాలిన్స్‌నౌకనుండి దయటకి వస్తు జాగ్రత్తలో ఏహరించే కార్యక్రమం ఒకటి వుంది.

భద్రతాసంఘం అభ్యర్థిత్వానికి భారత్ యత్నం

ఈజిప్టు, యుగోస్లావియా రష్యాలతో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 19

భద్రతాసంఘం సభ్యత్వానికి భారత్ పోటీ చేసే విషయమైతనవిదేశపర్యటనసందర్భంలో అయా దేశాల నాయకులతో సంప్రతింపులు జరిపానని ఇందిరాగాంధి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు

ఆ దేశాల పద్ధతును సంపాదించగల్గారా అన్న ప్రశ్నకు వివరాలు చెప్పదలచలేదని జవాబు చెప్పారు.

భారత్‌కు వ్యతిరేకంగా ఈజిప్టు,సిరియాను బలపర్చ చలనిత్రు వచ్చిన పత్రికా వార్తలను ప్రధాని దృష్టికి తీసుకుపోగా ఒక అరబ్ దేశాన్ని బలపర్చకుండా ఉండటం ఈజిప్టుకు కష్టమేనని అన్నారు.

తటస్థ దేశాలుగా వివాదం అంటే అంతేనా అని ఒక విలేకరి ప్రశ్నించగా తటస్థ వివాదం అంటే జాతీయ ప్రయోజనాలను ఎదిలోపటం కాదుగదా అని జవాబు చెప్పారు.

ఒకే రోజున హనోయ్‌చే 10 శత్రు విమానాల కూల్చివేత

అమెరికన్ యుద్ధఖైదీలను మానవకారుణ్య దృష్టితో చూస్తామని హోచిమిన్ హామీ

హాంగ్‌కాంగ్, జూలై 20

ఉత్తర వియత్నామ్‌పై నిన్న దాడి చేయడానికి వచ్చిన అమెరికన్ విమానాలలో పదింటిని నేలకూల్చడంజరిగిందని,యింకా అనేకవాటిని దెబ్బ తీశామని హనోయ్ ప్రభుత్వం ప్రకటించింది.

అనేకమంది అమెరికన్ పైలటులు ఖైదీలుగా చిక్కారు.

నిన్న నేల కూల్చబడిన శత్రు విమానాలలో అయిదు మిస్సైలెలచే కూల్చబడినవి. విమాన యుద్ధంలో రెండు శత్రు విమానాలు నేల కూల్చబడినవి.

దీనితో ఉత్తర వియత్నామ్ సంభాగంపై కూల్చివేయబడిన అమెరికన్ విమానాల సంఖ్య 1222 కి పెరిగింది.

హనోయ్ ప్రాంతంలో మూడు శత్రువిమానాలను, హైఫాంగ్ ప్రాంతంలో ఒకదాన్ని, దిన్‌పుక్ రాష్ట్రంలో రెండింటిని, ఇతరచోట్ల నాల్గింటిని నేలకూల్చారు.

యుద్ధ ఖైదీల విషయంలో ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం మానవ కారుణ్య దృష్టిని ప్రదర్శించగలదని అధ్యక్షులు హోచిమిన్ అమెరికా సోషలిస్టు నాయకులు నార్మన్ థామస్ పంపిన సందేశానికి సమాధానమిస్తూ వర్ణించింది.

డాక్టరు హోచిమిన్ సమాధానం పూర్తి పాఠ మిది :

"మీరు పంపిన సందేశానికి కృతజ్ఞతాభివందనము. యుద్ధంలో ఖైదీలుగా చిక్కిన శత్రువుల పట్ల వియత్నామ్ ప్రజాతంత్ర రిపబ్లిక్ మానవతా కారుణ్య దృష్టిని ప్రదర్శించే విధానాన్నే అనుసరిస్తుందని మీరు గ్రహించగలరనడంలో సందేహం లేదు."

పోలెండ్ రాజధాని వార్సాలో నిన్న అమెరికా దూత్రమణను ఖండిస్తూ 1000 మంది ప్రదర్శన జరిపారు. అమెరికా రాయబార కార్యాలయం కిటికీలపై రాళ్ళు రువ్వి, తమ క్రోధాగ్నిని వ్యక్తం చేశారు.

'జాన్సన్ ఖూనీకోరు'

"జాన్సన్‌ఖూనీకోరు" "వియత్నాంనుంచి వైదొలగండి"అంటూ వామనినాదాలుచేశారు

6 వేల దాలర్ల మేరకు నష్టం వాటిల్లి వుంటుందని, పోలీసులు ఈ వ్యవహారంలో జోక్యం కల్పించకోనకుండా చూస్తూ వూరుకున్నారని అమెరికా రాయబార కార్యాలయ ఉద్యోగి ఒకరు విలేకరులకు తెలిపారు.

హనోయ్‌పై దాడుల్ని సమర్థించిన భారతదౌత్య అధికారి

ప్రధాని సాచివేత జవాబు

న్యూఢిల్లీ, జూలై 20

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా దాడులు దాడులను సమర్థిస్తూ, సైగాన్‌లోని భారత కాన్సుల్ జనరల్ యిటీవల చేసిన వ్యాఖ్యను ప్రభుత్వ విధానానికి విరుద్ధంగా లేదా అని ఒక పాత్రికేయుడు ప్రధానిని నిన్నటి పత్రికాగోష్ఠిలో ప్రశ్నించారు. (ఈ వార్త హాంగ్‌కాంగ్ పత్రికల్లో పడిందని ఆయన చెప్పారు.) పరిశీలించడు విలేకరులు కూడా ఈ విషయంపై ప్రధానిని గుచ్చి గుచ్చి ప్రశ్నలడిగారు.

"ఆ అధికారి తనస్వంత అభిప్రాయాన్ని ప్రకటించాడు. విదేశాంగశాఖ ఆ విషయం దర్యాప్తు జరుపుతున్నది." అని ఆమె సమాధానమిచ్చారు.

విదేశీ వాణిజ్యాన్ని జాతీయం చేయాలి

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో కృష్ణమీనన్ డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 19

విదేశీ వాణిజ్యాన్ని వెంటనే జాతీయం చేసి, ఆర్థిక వ్యవస్థలో సమూలపయిన మార్పులు తేవాలని నేడిక్కడ కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గ సమావేశంలో కృష్ణమీనన్ సూచించారు.

వేతనాల పెరుగుదలను అరికట్టాలని మురార్జీ దేశాయి సూచనను మాజీ రక్షణ మంత్రి విమర్శించారు.

ధరలు పెరుగుదలను అరికడితే, లాభాల పెరుగుదలను అరికట్టవచ్చు. అందుకు అభ్యంతరం లేదు," అని మీనన్ అన్నారు.

గడిచిన 15 సంవత్సరాలలో అనుసరించిన ఆర్థిక విధానాలపై పరిశీలనలో పరోక్షంగా నెహ్రూపై దాడిచేసేవారికి మీనన్ ఖండించారు.

నెహ్రూ అనుసరించిన విధానాల కారణంగానే మన ఆర్థిక వ్యవస్థను విస్తృత పునాది ఏర్పడిందని చెప్పారు.

తండ్రిని హత్యచేసిన కుమారుడు

హైదరాబాద్, జూలై 19

నెల్లూరుజిల్లా కావలిలో తండ్రిని కుమారుడు కత్తితో పొడిచిన పలితంగా మరణించాడని నేడిక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారం తెలిపింది.

వారిపై పోలీసు ఉద్యోగులని, జ్ఞానంతో మాట్లాడుతున్నారని ఆ సమాచారం తెలిపింది, నిందితుణ్ణి అరెస్టు చేశారు.

నాట్లు వేసే యంత్రం

త్వరలో మనదేశంలో ప్రదర్శన

న్యూఢిల్లీ, జూలై 20

వరినాట్లు వేయడంలో 50 మంది కలిసి చేసే పనిని కేవలం యిద్దరు మనుషుల సాయంతో పూర్తి చేసే ఒక యంత్రాన్ని భారత ప్రభుత్వం త్వరలోనే మనదేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రదర్శించడానికి యేర్పాటు చేస్తున్నది.

దానిని ఒక బ్రిటిష్ కంపనీవారు తమ దేశంలో తయారు చేశారు.

దానిని భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖవారు మధ్యప్రదేశ్‌లోని బండ్ పుర్దా నుకేంద్రంలో ప్రయోగాత్మకంగా పని చేయించి చూశారు.

'ఈ యంత్రం చాలా చౌక, దీనిని పని చేయించడం కూడా సులభం' అని, దాని ఖరీదు 5 పౌండ్లకు (రు. 105 లు) మించి వుండదని బ్రిటిష్ ప్రచారశాఖవారు ప్రకటించారు.

వియత్నాం యుద్ధానికి అదనపు నిధులు

జాన్సన్ ప్రకటన

వాషింగ్‌టన్, జూలై 19

వచ్చే జూన్ లోగా వియత్నాం యుద్ధం అంతం కారపోతే, యుద్ధ ఖర్చులకు అదనపు నిధులను కేటాయించవలసిందిగా కాంగ్రెస్‌ను (అమెరికా పార్లమెంటు) కోరుతానని జాన్సన్ నేడొక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఉత్తర ప్రదేశ్ సమ్మె

(1 వ పేజీ తరువాయి)

దించే పరకు సకల కార్యక్రమం ఎలా జరుగుతుందో చూస్తామని అన్నారు.

త్రిపాఠీ హత్యోదంతపై స్పీకర్ చేసిన వ్యాఖ్యకు ఆయన పాటించలేదు. అంతకు జనసంఘం నాయకుణ్ణి సభనుంచి బయటికి పోవలసిందిగా స్పీకర్ ఆదేశించారు.

పబ్లిక్ వర్క్స్ డిపార్టు చీఫ్ యింజనీర్ కార్యాలయంలో సమ్మెదారులపై పోలీసులు చేయి చేసుకున్న సందర్భంగానూ, ఉద్యోగులకు దెబ్బలుతగిలాయి. ఇంతకు మునుపే రాష్ట్ర పంతటా సమ్మె ప్రారంభంగానే కొనసాగుతుంది.

శాసనసభ రిపోర్టుల సమ్మె

శాసనసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానాన్ని రాసుకొనే అధికార రిపోర్టులూకూడ రెండురోజులుగా సమ్మె చేస్తున్నారు. వారి స్థానంలో ఈ రోజు పోలీసు రిపోర్టర్లు పనిచేశారు. మధ్య మధ్య సంప్రతులూ, స్పీకరూ వారికి అప్రతిష్ఠపనిలో తోడ్పడ్డారు.

నిన్న శాసనసభలో గలభా

ప్రశ్నోత్తరాల సమయంలో నిన్న కూడా శాసనసభలో పెద్ద గల్లంతు జరిగింది. స్పీకర్ మన్గురు సభ్యులను ఆగౌరవపరిచారని, యస్. యస్. పి. పక్ష నాయకుడు రామ్‌సుందర్‌పాండే ఆరోపించడంతో యిది ప్రారంభమైంది. కాంగ్రెస్ పరిస్థితిపై వచ్చిన ఒక తీర్మానాన్ని అనుసరించిందిగా కోరేందుకు తన గడికి వచ్చిన యస్. యస్. పి సభ్యులొకర్తి, మరో కమ్యూనిస్టు సభ్యుణ్ణి స్పీకర్ వెళ్ళగొట్టారని శ్రీ పాండే చెప్పారు. స్పీకర్ యిందుకు పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని ఆయన కోరడంతో సభలో అరుపులు, కేకలు మొదలైనాయి. ప్రతిపక్ష నాయకుడు శ్రీ మాధవ్ ప్రసాద్ త్రిపాఠీలేని, ప్రభుత్వ పక్షం నుండి తామెలాంటి న్యాయాన్ని ఆశించలేదన్నారు.

ప్రతిపక్ష సభ్యులంతా ఒక్కుమ్మడిగా లేచి స్పీకర్ తన దురుసుతనానికి క్షమాపణ చెప్పుకోవాలని డిమాండ్ చేశారు.

అర్థగంట నేపు వాదోపవాదాలు జరిగాక స్పీకర్, "ఏరూపంలోనైనా, అనుకోకుండానే నేను సభ్యు లెవరి మనస్సులకైనా బాధ కలిగించివుంటే అందుకు విచారిస్తున్నాను. సభ్యుల గౌరవమే నా గౌరవమూను" అని చెప్పడంతో అక్కడిగా ఘట్టం ముగిసింది.

బాందా అధికారుల బదిలీకై డిమాండ్

బాందా జిల్లా మెజిస్ట్రేట్ తో సహా, ఆ కాల్పుల సంఘటనకు బాధ్యులైన అధికారు లందర్నీ అక్కడ్నుంచి బదిలీ చేయాలని శాసనసభలో ప్రతిపక్షాలవారు తెచ్చిన ఒక వాయిదా తీర్మానంపై రెండు గంటలపాటు చర్చ జరిగింది.

బాందా జిల్లాకు చెందిన ముగ్గురుకాంగ్రెస్ సభ్యులుకూడా యీ తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు. బాందాలో పోలీసులు జరిపిన కాల్పులలోదాగల్ కంటే ఘోరమైన అత్యాచారాలు చేశారని వారిలో ఒకరు అన్నారు.

ఈ దురంతాలకు బాధ్యులైన అధికారులను తక్షణం బదిలీ చేయకపోతే తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యిచ్చి వేస్తానని ఆయన అన్నారు.

అనధికార విచారణ కమిటి

ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భంగా ఈనెల 15వ తేదీన జరిగిన పోలీసు లాఠీచార్జీ సంఘటనపై ప్రతిపక్ష శాసన సభ్యులు 7 గురు సభ్యులతో ఒక అనధికార విచారణ కమిషన్ యేర్పాటు చేశారు. దానికి జనసంఘం గ్రూపు ఉపనాయకుడు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు.

సమ్మెదారులపై ప్రభుత్వ చర్య

సమ్మెలో పాల్గొంటున్న ఉద్యోగుల్లో చాలా మందిని ఉద్యోగాలనుండి తొలగిస్తూ నోటీసు లివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అని ప్రభుత్వ అధికారి ఒకరు నేడు వెల్లడించారు.

మిగతా నగరాల్లో సమ్మె పరిస్థితి

కాన్‌పూర్‌నగరంలో సేల్స్‌టాక్స్‌కార్యాలయంలో తప్ప మిగతా ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోను ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు 12 వేలమంది సమ్మెలో పాల్గొంటున్నట్లు అంచనా. ఈరోజు మధ్యాహ్నం నుండి నగరంలోనూ, పరిసరాల్లో ప్రభుత్వ బస్సులు కూడా నిలిచి పోయాయి.

అలహాబాద్ వారణాసి నగరాల్లోకూడా సమ్మె కొనసాగు తున్నది.

సింహళ బ్యాంకు ఉద్యోగుల సమ్మె విరమణావకాశం

కొలంబో, జూలై 19

గత రెండు వారాలుగా జరుగుతున్న సింహళ బ్యాంకుఉద్యోగులసమ్మె జూలై 21 న విరమణజరగనున్నదనినియోక్తుడథావిస్తున్నాడు.

వాణిజ్య బ్యాంకులలో ఉద్యోగుల ప్రమోషన్ల అర్హతలపై దర్యాప్తు కమిషన్‌ను నియమించడానికి కార్మికమంత్రి చేసిన ప్రతిపాదనను ఆమోదించి సమ్మె విరమణ గావించడానికి అంగీకరించినట్లు సింహళ లేబరు కమిషనరుకు యూనియన్ తెలిపింది.

ఆయన అన్నారు.

అనధికార విచారణ కమిటి

ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భంగా ఈనెల 15వ తేదీన జరిగిన పోలీసు లాఠీచార్జీ సంఘటనపై ప్రతిపక్ష శాసన సభ్యులు 7 గురు సభ్యులతో ఒక అనధికార విచారణ కమిషన్ యేర్పాటు చేశారు. దానికి జనసంఘం గ్రూపు ఉపనాయకుడు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు.

గత గురువారం నాటి నుండి ప్రారంభమైన ఉద్యోగుల ఆందోళన, రౌడీ చర్యలుగా పరిణమించిందనీ, శాంతి భద్రతల సమస్యగా మారి పోయిందనీ ఆమె అన్నారు.

సాధ్యమైనంతమేరకు నేను సంబంధ తప్పి వ్యవహరించిందిలేదు' అని ఆమె చెప్పుతున్నారు.

గత గురువారం నాటి నుండి ప్రారంభమైన ఉద్యోగుల ఆందోళన, రౌడీ చర్యలుగా పరిణమించిందనీ, శాంతి భద్రతల సమస్యగా మారి పోయిందనీ ఆమె అన్నారు.

ఉద్యోగుల ఆందోళన రౌడీ చర్యలుగా పరిణమించిందట !

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెపై ముఖ్యమంత్రి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 20

ఉద్యోగులు సమ్మెకాగా పనులుకుంటూ, సాధారణ పరిస్థితి నెలకొల్పి నట్టుగా మాత్రమే ప్రభుత్వం వారి కోర్కెల గురించి పరిశీలించగల్గుతుంది. అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీసుచేతాకృపలాని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెగురించి నేడు వ్యాఖ్యానించారు.

అమెరికాలో పెచ్చుపెరిగిన జాత్యహంకారం

క్లీవ్‌లాండ్ నీగ్రోలపై దారుణ హింసాకాండ

గవర్నరుచే అత్యావసర పరిస్థితి ప్రకటన

క్లీవ్‌లాండు, జూలై 20

క్లీవ్‌లాండు నగరంలో జాతి కలహాలు తెంపవసారిగా తీవ్రమైన అనంతరం నేడు రాష్ట్ర గవర్నరు జేమ్స్ ఎ. రోడ్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

గవర్నరు ఉత్తర్వు వెలువడగానే వందలాది పోలీసులు నగరంలోని నీగ్రోల ముఠాకి వేటల

పెండరు నోటీసు

కృష్ణాజిల్లా దివితాలూకా మంటపాల పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచేగాని వారివల్ల అర్హత పొందినవారిచేగాని యీ క్రింద సూచించిన తేది 4-8-66 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలుచేసిన పెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరుగాగల పెండరుదారు సమక్షమున పెండర్లు తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు తెరచియుండు కాలములో తెలుసుకొన కోరుచున్నాము.

పెండరు వివరం: 21 వీధులలో యిసుక రోలుట. సైజు తీయుట.

ఎస్టిమేట్ మొత్తం: రు. 700/-.

పెండరు డిపాజిటు: రు. 350/-.

(సం.) ఎ. శంకరరావు,
కార్యనిర్వాహక అధికారి,
మంటపాల పంచాయతీ

శ్రీ వేంకటేశ్వర ఓరియంటల్ కాలేజి తిరుపతి

1966 - 67 విద్యాసంబంధమైన సంవత్సరములో ప్రారంభం కాదోవు యీ దిగువ తెలియపర్చబడిన కోర్సులకు అర్హత కలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. స్పెషల్ మెట్రిక్యులేషన్ కోర్సులు:

(A) వేదాలు (5 సంవత్సరముల కోర్సు)

ఇంగ్లీషులోను, జనరల్ సబ్జక్టులలోను 3 వ ఫారమువరకూ చదివి, పాఠశాలలో 6 సంవత్సరముల కోర్సు పూర్తిచేసినవారు, 6 వ సంవత్సరము చదువుచున్నవారు ప్రవేశమునకు అర్హులు.

(B) శాస్త్రాలు (2 సంవత్సరముల కోర్సు)

ఇంగ్లీషులోను, జనరల్ సబ్జక్టులలోను 3 వ ఫారము వరకు చదివి పూర్తి లేదా ఇన్టర్ పూర్తి చేసి యుండవలయును.

2. ప్రీ యూనివర్శిటీ కోర్సు (సంస్కృత శాస్త్రాలలో)

ప్రవేశ ఇన్టర్సు సమానమైన సంస్కృత పరీక్ష లేదా మెట్రిక్యులేషన్ పరీక్షల్లో ప్రభుత్వ సంస్కృత ప్రవేశ పరీక్షలో ఓ. యస్. యస్. యల్. సి. లేదా యస్. యస్. యల్. సి. పాసైనవారు ప్రీ యూనివర్శిటీ కోర్సులో ప్రవేశమునకు అర్హులు.

3. బి. ఏ. డిగ్రీ కోర్సు (సంస్కృత శాస్త్రాలలో)

సంస్కృత శాస్త్రాలలో ప్రీ యూనివర్శిటీ కోర్సు పాసైనవారు లేదా ప్రభుత్వసంస్కృత ప్రవేశ ఇన్టర్కు సమానమైన ప్రీ యూనివర్శిటీ కోర్సు మరియు సంస్కృత పరీక్ష పాసైనవారు కోర్సునకు ప్రవేశమునకు అర్హులు.

N. B.: ట్యూషన్ ఫీజు లేదు. వసతి సౌకర్యం ఉచితం. పై కోర్సులలో చేరిన అర్హులైన విద్యార్థులకు స్టయిపండ్ యివ్వబడును.

ప్రవేశమునకు దరఖాస్తు ఫారములకు, తిరుపతి పోస్టాఫీసులో నగదు అయ్యే విధంగా ప్రిన్సిపాల్. యస్. వి. రిసియంటల్ కాలేజీ తిరుపతి వారిపేర 50 పైసలను క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డరు తీసికొని స్వంత చిరునామా కల్గిన 9"x4" సైజుకల్గి సరిపడ పోస్టల్ స్టాంపులు (25 పైసలు) అంటించబడిన కవరు పంపినగాని లేదా కాలేజీ ఆఫీసులో నగదుగా చెల్లించినగాని ప్రిన్సిపాల్, యస్. వి. ఓరియంటల్ కాలేజీ, తిరుపతి వారినుండి పొందవచ్చును.

దరఖాస్తులు స్వీకరించుటకు తుదిగడువు: తి. 25—7—1966.

(సం.) టి. దేవరాజులు,
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
తిరుపతి - 14-7-1966

నైరుతి ఆఫ్రికా ప్రజా పోరాటానికి భౌతికసాయం

ఆఫ్రికా రాజ్యాలకు కీన్యా విజ్ఞప్తి

నైరోబీ, జూలై 19

జాతి వివక్షకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని సాగించడానికి నైరుతి ఆఫ్రికా ప్రజలకు భౌతిక సహాయాన్ని అందించవలసిందిగా ఆఫ్రికా రాజ్యాలను నేడు కీన్యా విజ్ఞప్తిచేసింది.

ఒలాంగైత స్వయుతమైన సాయుధ పోరాటానికి కాలం ఆసన్నమైందని ప్రస్తుత పరిస్థితి స్పష్టంగా తెలియచేస్తున్నదని కీన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ హోం తిప్పుపై వ్యాఖ్యానిస్తూ తీవ్ర పత్రికాలంలో ఒక ప్రకటన చేసింది.

తీవ్రమైన జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని, న్యాయస్థానంలోని వర్చులలో ఓడిపోయిందని, ఈ పద్ధతుల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించలేరని ఐరాస గ్రహించినదని వారు తలంచారని ఆ ప్రకటన తెలిపింది.

స్వేచ్ఛా జీవులు కావడానికి నైరుతి ఆఫ్రికా ప్రజానీకానికి హక్కున్నదని, స్వాతంత్ర్య పోరాటానికి సాధ్యమైనమార్గాలన్నింటినీ తప్పక వినియోగించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

న్యాయ సమ్మత హామీలు, సంప్రదింపులు కొద్ది ఫలితాన్నిమాత్రమే సాధించాయని కూడా తెలిపారు.

స్వాతంత్ర్య సాధన పోరాటయోధులకు సహాయం చేయడానికి ఆఫ్రికా రాజ్యాలు వాగ్దానం చేశాయని. ఈ వాగ్దానాన్ని తప్పక అమలుపరచాలని తెలిపారు.

ఇండోనేషియా పునరుద్ధరణ త్వరలో సంభవమని ఆదమ్ మాలిక్ ప్రకటన

జకార్తా, జూలై 19

భారత, ఇండోనేషియా సంబంధాలు త్వరలో పునరుద్ధరించ బడతాయని ఇండోనేషియా విదేశాంగ మంత్రి ఆదమ్ మాలిక్ నేడిక్కడ అన్నారు.

ఇండోనేషియాలో యిటీవల సంభవించిన తిరుగుబాటులో నష్టపోయినవారికి భారతదేశం మందులు రూపేణా, రొక్కంగానూ యిచ్చిన బహుమానాన్ని స్వీకరించిన సందర్భంగా ఆయన పైవిధంగా తెలిపారు.

ఇండోనేషియా విదేశాంగ మంత్రిని భారతదేశ పర్యటనకు సాధ్యమైతే రేపే ఆహ్వానిస్తామని భారత రాయబారి తెలిపారు.

ఆదమ్ మాలిక్ ఈ మాసంలో మాస్కో పర్యటనకు వెళ్ళనున్న సందర్భంగా భారత పర్యటన జరపనున్నారు. అయితే నూతన ప్రభుత్వ ఏర్పాటు వ్యస్తత్వ అయిన తన పర్యటనలన్నింటిని వాయిదా వేసుకున్నారు.

సిరియాలో 150 మంది అరెస్టు

లెబనాన్ పత్రికలలో వార్తలు

బీరుట్, జూలై 19

ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రయత్నించారని ఆరోపిస్తూ సిరియా అధికారులు గత 24 గంటలలో 150 మందిని అరెస్టు చేశారని సిరియా నుండి వచ్చిన ప్రయాణీకులు తెలుపుతున్నారని నేడు లెబనాన్ వార్తా పత్రికలు ప్రచురించాయి.

అరెస్టయినవారిలో నాజర్ అనుకూల శక్తులు, కొంతమంది మాజీ ప్రధానులు, మాజీ నాయకులున్నారని ఆ వార్తలు తెలుపుతున్నాయి.

నాటి అలెపియా నాజీ ఇస్లామిక్ కూటమి యోర్పాటును చేసిన సందర్భంగా ఈ సంఘటన జరిగిందని తెలియవచ్చింది.

డెమాస్కస్, హోయా, హోమ్స్ అల్లెప్పోలలో ఈ అరెస్టులు జరిగాయని, గత ఫిబ్రవరి తిరుగుబాటులోని పాత్రధారి ఉస్మాన్ అమిన్ అరెస్టునుంచి తప్పించుకొనడానికి ప్రయత్నించగా కాల్చి చంపబడ్డాడని ఆ వార్తలు తెలుపుతున్నాయి.

మాజీ ప్రధాని నాజ్రి అస్సాలినికూడ అరెస్టు చేశారని ఆ పత్రికలు పేర్కొన్నాయి.

ఆంధ్ర సర్కిల్‌లో పోస్టాఫీసుల అభివృద్ధి

హైదరాబాద్, జూలై 19

ఆంధ్ర సర్కిల్‌లో దేశంలోవున్న అన్ని పోస్టల్ సర్కిళ్ళలో కంటే ఎక్కువ పోస్టాఫీసులున్నాయని, పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలకు పోస్టల్ సౌకర్యాలను విస్తరింపచేసే విషయంలో, ఆంధ్ర సర్కిల్ అగ్రతాంలో వున్నదని అన్నారు.

పోస్టాఫీసులతోపాటు, చిన్న మొత్తం పొదుపు కార్యాలయాలుకూడా పెరిగాయని స్వామినాథన్ తెలిపారు.

గత రెండేళ్లలో పోస్టాఫీస్ సేవింగ్ ఖాతాలు లక్షపైగా పెరిగాయని చెప్పారు. సర్కిల్‌లో మొత్తం 6 లక్షల చిన్నమొత్తాల పొదుపు ఖాతాలున్నాయని, 1966 ఏప్రిల్ నాటికి 15.13 కోట్లు రూపాయల నిధి వున్నదని చెప్పారు.

17.61 లక్షల ఖర్చుతో హైదరాబాద్ అబిడ్స్‌రోడులో నిర్మించిన పోస్టల్‌శాఖ భవనానికి శ్రీ సత్యనారాయణసింగ్ వచ్చే నెలలో ప్రారంభోత్సవం జరుపుతారన్నారు.

హైదరాబాద్‌లో మొబైల్ పోస్టాఫీసును కొండిన్ లభించిందని చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో మెరుగవుతున్న విద్యుత్ సప్లయి

హైదరాబాద్, జూలై 19

మాడ్‌ఖండ్, తుంగభద్ర రిజర్వాయర్లలో నీటిమట్టం పెరిగినదృష్ట్యా, ఆంధ్ర ప్రాంతంలో విద్యుత్ సప్లయి పరిస్థితి కొంత మెరుగయ్యిందని, రాష్ట్ర విద్యుత్‌బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు నిన్న ప్రకటించారు.

నీరు లేక జూలై 2 నుండి పని చేయటం మానివేసిన అంధ్ర దాం పవర్‌హౌస్ 12 వ తేదీనుండి పాక్షికంగా పని చేయటం మొదలు పెట్టింది. రెండు యూనిట్లు పని చేస్తున్న మాడ్‌ఖండ్ కేంద్రంలో మూడవ యూనిట్ త్వరలో పని ప్రారంభిస్తుందని అన్నారు. దీనివల్ల ఆంధ్ర ప్రాంతంలో విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవచ్చునని చెప్పారు.

30 శాతం సప్లయిపై కోత పెట్టగా ఆంధ్ర ప్రాంతానికి 124 మెగావాట్ల విద్యుత్ అవసరంకాగా యిప్పుడు 132 మెగావాట్లు లభ్యమవుతుందని తెలిపారు.

30 శాతం కోతతో తెలంగాణాకు 59 మెగావాట్లు అవసరంకాగా 30 మెగావాట్లు ఉత్పత్తి అవుతున్నదన్నారు. కొత్తగూడెం థర్మల్ స్టేషన్ వచ్చే నెలలో పూర్తిగా పని ప్రారంభించితే కొంతవరకు పరిస్థితి మెరుగు కావచ్చునని అన్నారు.

అమెరికానుంచి విడిభాగాలు రానందున హైదరాబాద్‌లోని రెండు గ్యాస్ టర్బయిన్లలో ఒకటి పని చేయటంలేదు.

ఎర్నాకుళంలో ఎ. ఐ. సి. సి సభలు

న్యూఢిల్లీ, జూలై 19

ఎ. ఐ. సి. సి. సమావేశం సెప్టెంబరు 24, 25 తేదీలలో ఎర్నాకుళం (కేరళ) లో జరుగుతుంది.

23 వ. తేదీన కార్యవర్గ సమావేశం జరుగుతుంది..

నేటి సమావేశంలో కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గం ఈ నిర్ణయం చేసింది.

పరిస్థితి మెరుగుపడేవరకు అప్పాం రాష్ట్రానికి కేంద్ర ప్రతినెలా 31000 టన్నుల గోధుమలు పంపుతున్నది.

సోషలిస్టు దేశాల నాయకులకు కామరాజ్ కాన్కలు

న్యూఢిల్లీ, జూలై 19

జూలై 22 నుంచి తూర్పు యూరప్ దేశాలతో పర్యటనకు కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్‌నాడార్ వెళుతున్న సందర్భంలో ఆయన అదేశ నాయకులకు కాన్కలుగా, పేదరికం చేత వస్తువులు, దక్షిణాదిలోని ప్రముఖ దేవాలయాల నమూనాలను, గంధపు చెక్కతో తయారు చేసిన వస్తువుల్ని తీసుకొని వెళుతున్నారు.

కామరాజ్‌తోపాటు మద్రాసు పరిశ్రమల మంత్రి అర్. వెంకట్రామన్ ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

జూలై 22 న కామరాజ్ మాస్కో చేరుతుంటారు. అక్కడ మాసిరోజులున్న తర్వాత, తూర్పు జర్మనీ, చెకోస్లావేకియా, హంగరీ, బల్గేరియా, యుగోస్లావియా, దేశాలను వెళతారు. ఆగస్టు 13 న స్వదేశం చేరుతుంటారు.

బీహార్ కాంగ్రెసులో కొత్త సంక్షోభం

(ఐ. పి. ఏ. విలేకరి)

పాట్నా, జూలై 20

"బీహారు మంత్రివర్గ జోక్యనోద్యమాన్ని" బీహారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద ఝా, ప్రదేశ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా లిద్దరూ కలిసి పెద్ద ఎత్తున రాష్ట్ర మంతటా సాగిస్తుండటంతో, బీహారు కాంగ్రెసులో కొత్తసంక్షోభం ప్రారంభమైంది.

ఈ జోక్యనోద్యమాన్ని బలపర్చుతూ 30 మంది కాంగ్రెసుశాసనసభ్యులు ప్రకటించారు. కాంగ్రెసు వాదులలో చాలా మంది ఈ ఉద్యమాన్ని ఉత్సాహంగా బలపర్చుతుండటం మరొక విశేషంగా ఇక్కడి రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ మంత్రుల అవినీతి వర్యలను ఈ జోక్యనోద్యమ నాయకులు బాహాటంగా విమర్శిస్తుండటంవల్ల, బీహార్ కాంగ్రెసులో చీలికలు తీవ్రతరం కాగల సూచనలు కన్పిస్తున్నాయి.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసునుంచి అనేక రాజీనామాలు

(ఐ. పి. ఏ. విలేకరి)

కలకత్తా, జూలై 20

పశ్చిమబెంగాల్ 24 పరగణాల జిల్లాలోని అయిదుగురు ప్రముఖ కాంగ్రెసు వాదులు కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామాలిచ్చారు. వారంతా జిల్లా కాంగ్రెసులో ప్రముఖ స్థానంలో వున్నవారే.

కాంగ్రెసు శాసనసభ పక్షంలోని ముస్లిం సభ్యులంతా శ్రీ జహాంగీర్ కబీర్ నాయకత్వంలో కాంగ్రెసు నుండి రాజీనామా యిచ్చి, "బర్లా కాంగ్రెసు"లో చేరిపోవ దానికి నిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది.

లోక్‌సభ ప్రతిపక్షాలలో కమ్యూనిస్టుపార్టీకి తిరిగి ప్రథమ స్థానం

న్యూఢిల్లీ, జూలై 20

లోక్‌సభలోని ప్రతిపక్షాలలో కమ్యూనిస్టు పార్టీకి తిరిగి ప్రథమ స్థానం లభించింది.

స్వతంత్ర పార్టీలోని నలుగురు సభ్యులు కాంగ్రెస్‌లో చేరడంతో దానిబలం 21 నుంచి 17 కి పడిపోయింది.

ప్రస్తుతం లోక్ సభలోని ప్రతిపక్షాల బలాబలాలు ఇవి:

కమ్యూనిస్టు పార్టీ 18, స్వతంత్ర పార్టీ 17 మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ 14.

(ఐ. పి. ఏ.)

భారత ప్రధాని మాస్కో యాత్ర

ఇజ్వెస్తియా సంపాదకీయ వ్యాఖ్య

మాస్కో, జూలై 19

శ్రీమతి ఇందిరాగాంధీ మాస్కో సందర్శన భారత సోవియట్ సంబంధాలను సూతనపుష్టి చేస్తుందని సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నిన్నటి సంపాదకీయ వ్యాఖ్య ప్రకటించింది.

అంతర్జాతీయ సమస్యల గురించి ఉభయ దేశాల అంతరంగిక సమస్యల గురించి పరస్పరం అభిప్రాయాలు తెల్పుకొనేందుకు, ఇలాంటి ముఖాముఖి సంభాషణలు యింకా తోడ్పడుతాయి అని ఆ సంపాదకీయం తెలియ జేసింది.

శ్రీమతి ఇందిరాగాంధీ అంతర్జాతీయ పరిస్థితి అత్యంత విషమించివున్న తరుణంలో నున్న దేశానికివచ్చారు అని చెబుతూ. "అభివృద్ధిరోధక, యుద్ధోన్మాదశక్తుల కంటే శాంతిశక్తులే యీనాడు బలీయంగా వున్నాయి. అయితే యీ స్థితి, సామ్రాజ్యవాద దురాక్రమణ దోపిడీలను వ్యతిరేకించే సమస్తమూ కృత నిశ్చయమై రూపొందే పక్షంలో కొనసాగే అవకాశం అని తెలియజేసింది.

తాష్కెంట్ ఒప్పందానికి సంబంధించిన సమస్యలపై శ్రీమతి ఇందిరాగాంధి చెప్పిన విషయాలపై సోవియట్ నాయకులు నిర్మాణాత్మక దృక్పథితో వున్నారు. ఉభయదేశాలూ తమ మధ్య సాధారణ సంబంధాలు నెలకొనే మందుకు యితోధిక కృషి చేయగలరని ప్రత్యక్ష సంప్రతింపులద్వారా అవగాహన సమస్యల పరిష్కారానికి అనువైన మైత్రీపూర్వక వాతావరణాన్ని సృష్టించుకొనేందు కు ప్రయత్నించగలరనే ఆశాభావం వ్యక్తం చేశారు.

"తాష్కెంట్ సద్భావ సరళికి అనుగుణంగా ఈ వ్యవహారంలో ఆసక్తి గలవారెవరైనా సరే. భారత-పాక్ సంబంధాలను మరుటబరచేందుకు దేరూపంలో నైనా పొరపాటు చూపితే అందుకు సోవియట్ ప్రభుత్వం పూర్తి తోడ్పాటు వుండగలదు' అని యీ సంపాదకీయం తెలిపింది.

నిబంధనల ప్రకారం ఆర్. యమ్. యస్. ఉద్యోగుల పని

ఆగస్టు 17 నుంచి మొదలు పెట్టడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 17

రైల్వే మెయిల్ సర్వీస్ ఉద్యోగులు ఆగస్టు 17 వ తేదీనుండి 'నిబంధనలప్రకారం' పనిచేయడం ప్రారంభించనున్నారు.

ఈ విషయాన్ని ఆ సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. రాజన్ ఇక్కడ విలేకరులకు ప్రకటించారు.

"తాష్కెంట్ సద్భావ సరళికి అనుగుణంగా ఈ వ్యవహారంలో ఆసక్తి గలవారెవరైనా సరే. భారత-పాక్ సంబంధాలను మరుటబరచేందుకు దేరూపంలో నైనా పొరపాటు చూపితే అందుకు సోవియట్ ప్రభుత్వం పూర్తి తోడ్పాటు వుండగలదు' అని యీ సంపాదకీయం తెలిపింది.

అవసరమయితే ఉద్యోగులు చివరకో పని నిలుపుదల సమ్మె చేస్తారు.

ఉద్యోగుల పని పరిస్థితుల్ని మెరుగు పర్చడానికి కమిషన్‌ను నియమించమని బాలాకాలంగా యూనియన్ కోరుతోంది.

మధ్యతరగతి కుటుంబాలపై జరిగిన సర్వేలో, వాస్తవిలాసవస్తువులుగానైనా కిళ్ళను వారిలను, వాడుకొంటున్నారని తేలింది.

పని ఉద్యమాన్ని ప్రారంభిస్తారని అఖిలభారత ఆర్. యమ్. యస్. ఉద్యోగుల యూనియన్ (క్లాసు-3) నేడొక ప్రకటనలో తెలిపింది.

ఈ ఉద్యమ సందర్భంలో ఉద్యోగులు ఓవర్ టైము డ్యూటీలకు అంగీకరించరు.

వారం రోజులపాటు ఈ ఉద్యమం సాగుతుంది.

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న వుద్యోగుల కోర్కెల సాధనకు ఈ ఉద్యమం తలపెట్టబడింది

అవసరమయితే ఉద్యోగులు చివరకో పని నిలుపుదల సమ్మె చేస్తారు.

ఉద్యోగుల పని పరిస్థితుల్ని మెరుగు పర్చడానికి కమిషన్‌ను నియమించమని బాలాకాలంగా యూనియన్ కోరుతోంది.





వర్తమాన పరిణామాలకు మార్గదర్శిని

1. వర్తమాన వైరుధ్యాలు. చోదక శక్తులు	పేజీలు 36	వె. 0-20
2. చరిత్ర నేర్పిన గుణపాఠాలు	44	0-20
3. మార్క్సిజం-లెనినిజం-కమ్యూనిస్టుపార్టీ ఐక్యత	25	0-20

పోస్టేజి అవసరం - ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్

ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.